తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 08

సంపుటి: 3 సంచిక: 6 | ఆగస్టు 24, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI

ఒలింపిక్సు, కామన్వెల్త్ గేమ్స్ ను నిర్వహించే అవకాశం

మాకు ఇప్పించండి

కేంద్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మాండవీయ తో భేటీలో సీఎం రేవంత్

హైదరాబాద్ : కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్ మాండవీయతో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి

తరువాయి భాగం 12 లో

సింగరేణి ఉపాధ్యాయుడిపై

సస్పెన్షన్ వేటు

- ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటాం
- జీఎం(ఎడ్యుకేషన్) వెల్లడి

కొత్తగూడెంఆగస్టు23(వుదయం ప్రతినిధి): కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలపై నేపథ్యంలో అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తూ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉపాధ్యాయుడు పోలీసుల అదుపులో ఉన్నారని, తక్షణమే ఇతనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని జనరల్ మేనేజర్(ఎడ్యుకేషన్) బి.నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విచారణ తర్వాత ఆరోపణలు రుజువైతే తీవ్ర చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాలికలు, వారి తల్లిదండ్రులకు పూర్తి భరోసా ఇస్తున్నామని, అలాగే ఇటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల భద్రతకు యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

స్పీడ్

- రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక మిషన్
- 19 ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్
- ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ
- పనులను వేగంగా పూర్తి చేసే సంకల్పం



హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన అడుగు ముందుకేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంది. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) పేరుతో సరి కొత్త కార్యాచరణ చేపట్టింది.

ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 19 ప్రాజెక్టులు, పనులను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షిస్తారు. సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమావేశమవుతారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. 'స్పీడ్' నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రామాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలన్నింటినీ అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ ప్రదర్శిస్తుంది.

ఆలస్యం జరగకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

పట్టణాలకే పరిమితం కాకుండా... అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది.స్పీడ్ కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు,

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన మందకృష్ణ మాదిగ

హైదరాబాద్ :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గారు కలుసుకున్నారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామాత్యులు శ్రీ దామోదర రాజనర్సింహా గారితో పాటు మంత్రిని కలిసిన మందకృష్ణ.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ గారితో పాటు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం గారు, కవ్వంపల్లి సత్యనారాయణ గారు, కాలె యాదయ్య గారు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు గారు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ గారితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ విచారణ

సెప్టెంబర్ 5కు వాయిదా

సీబీఐ విచారణకు ప్రత్యేక కోర్టు అనుమతి

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ, బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబర్ 5కు వాయిదా వేసింది. మరోవైపు ఈ కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి లభించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ వెల్లడించింది. ఇదే కేసుకు సంబంధించి నమోదైన అవినీతి కేసులో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌ను విచారించనున్నట్లు తెలిపింది.

ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ భావేజాకు సీబీఐ ఈ విషయాన్ని వెల్లడించింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను జూన్ 26న సీబీఐ అరెస్టు చేసింది. ఆయన జ్యుడీషియల్ కస్టడీ ఆగస్టు 27న ముగియనుంది. ఇదే సమయంలో కేజ్రీవాల్, పాఠక్‌లను ప్రశ్నించేందుకు అవసరమైన అనుమతుల కోసం 15 రోజుల సమయం ఇస్తున్నట్లు ఆగస్టు 12న న్యాయస్థానం పేర్కొంది. ఈ క్రమంలోనే సీఎం కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు అనుమతి పొందినట్లు సీబీఐ పేర్కొంది

ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

కీవ్: భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు ఉదయం 7.30 గంటలకు ఉక్రెయిన్ చేరుకున్నారు. పోలాండ్ నుంచి ఆయన రైలులో కీవ్ చేరుకున్నారు. పోలాండ్ లో గురువారం పర్యటన ముగించుకున్న మోడీ రైలు మార్గం ద్వారా ఉక్రెయిన్ చేరుకున్నారు. భారత్ శాంతికి మాత్రమే వారధిగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన పర్యటన వివరాలను భద్రత పరంగా గోప్యంగా ఉంచారు. కాగా కీవ్ లో భారత సంతతి ప్రజలు ఆయనకు జెండా ఊపుతూ స్వాగతం పలికారు.

తదుపరి మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో భేటీ కానున్నారు. 1991లో సోవియట్ నుంచి విడిపోయిన ఉక్రెయిన్ ను మోడీ సందర్శించడం ఇదే తొలిసారి. జెలెన్ స్కీ ఆహ్వానించినందునే మోడీ ఉక్రెయిన్ పర్యటిస్తున్నారు.దినట్లు సీబీఐ పేర్కొంది

కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి భేట

హైదరాబాద్ : కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి భేటీ టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీ ఫైబర్ లక్ష్యం ఆప్టికల్ ఫైబర్ ద్వారా అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడం టీ-ఫైబర్ యొక్క ప్రధాన ఉద్దేశం 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడం గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ. 300 కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించడం లక్ష్యం టీ-ఫైబర్ అమలుకు గానూ జాతీయ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని కేంద్ర మంత్రి సింధియాకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ఎఫ్ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి పంపించిన డీపీఆర్ ను ఆమోదించాలని కేంద్ర మంత్రి సింధియాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ-ఫైబర్ కు వర్తింపజేయాలని వినతి టీ-ఫైబర్ కు రూ. 1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని కేంద్ర మంత్రి సింధియాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి స్ట్రాంగ్ కౌంటర్

- నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉన్నట్లుగా నిరూపించాలని సవాల్
- రేవంత్‌రెడ్డిపై ఎఫ్ఐఆర్‌లో జన్వాడ ఫామ్‌హౌజ్ కేటీఆర్‌దన్నారు
- ఇప్పుడు నా ఫ్రెండ్ వద్ద లీజు తీసుకున్నాడని బుకాయిస్తున్నాడని ఎద్దేవా

హైదరాబాద్ : ఆక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రా ముందుగా బఫర్ జోన్‌లో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌ను కూల్చివేయాలంటూ బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు శుక్రవారం పొంగులేటి స్ట్రాంగ్ కౌంటర్ వేశారు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉన్నట్లు.. కేటీఆర్, హరీశ్‌రావు నిరూపించాలని సవాల్ విసిరారు. అలాగే ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ లో నాకు సంబంధించి ఒక్క ఇటుక ఉన్నా కొత్త టేప్ పెట్టి కొలిచి కూల గొట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు చెబుతున్నానన్నారు. నేను అధికారంలో ఉన్నందునా అధికారులపై నమ్మకం లేకపోతే మీరే వెళ్లి కొలిచి నిర్ణయించాలని కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. ఈ పొంగులేటి ఎప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులతో విమర్శలు పడే చాన్స్ ఇవ్వడన్నారు. మీ ప్రతిపక్ష హోదాను, పార్టీని కాపాడుకునేందుకు రెవెన్యూ మంత్రిగా ఉన్న నాపై అక్రమాల పేరుతో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.మీలాగా మీరు నివసించే ఇల్లు నాది కాదని చెప్పనని పొంగులేటి తప్పుబట్టారు. జన్వాడ ఫామ్ హౌజ్ (%జీఖఅఖుఖు ఖీతీఖఎవ ఎశీబంవ%) నా ఫ్రెండ్‌కు చెందినదని, నేను లీజుకు మాత్రమే తీసుకున్నానని కేటీఆర్ చెబుతున్నాడని, అలాంటప్పుడు జన్వాడా ఫామ్‌హౌస్‌పై డ్రోన్‌లు ఎగురవేశారని రేవంత్‌రెడ్డిపై కేసులు పెట్టారని, ఆ ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్ ఇంటిపైనే అక్రమంగా డ్రోన్‌లు ఎగరేశారని ఎందుకు పేర్కొన్నారని పొంగులేటి నిలదీశారు. నీలాగా నేను బుకాయించానని, నేను ఉంటున్న ఇల్లు ప్రస్తుతం నా కొడుకు పేరుతో ఉందని, ఐనప్పటికి మీలాగా నేను తప్పించుకోనని, అది నా ఇల్లుగానే చెబుతానన్నారు. సామాన్యుల మేలు కోసమే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. గడిచిన పదేళ్లలో కోర్టులు చెప్పినా పట్టించుకోకుండా బఫర్ జోన్‌లలో బీఆరెస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆక్రమ కట్టడాలు కట్టారన్నారు. అవన్ని సక్రమమైతే హైడ్రాను చూస్తే వారికి ఎందుకు భయమన్నారు. హైడ్రాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కోర్టు కూడా స్వాగతించిందని గుర్తు చేశారు.

పిచ్చి పిచ్చి రీల్స్ చేస్తున్నారా.. జాగ్రత్త సుమా

హైదరాబాద్: సోషల్ మీడియాలో కొందరి విపరీత ధోరణి సమాజంలో ఇతరులకు తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. తాజాగా యూట్యూబర్ హర్ష(మహాదేవ్) అనే వ్యక్తి ఘటనే తీసుకోండి. వైరల్ కావడం కోసం డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ.. దాన్ని రీల్ తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాడు. వీడియో వైరల్ కావడం పక్కనుంచితే.. హర్షనే వైరల్ అయిపోయాడు. హర్షని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇలాంటి పిచ్చి వీడియోలు చేస్తూ.. పబ్లిసిటీ కోసం పాకులాడే వారికి పోలీసులు శుక్రవారం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.వైరల్ కావడం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు సూచించారు. రీల్స్ కోసం సమాజానికి ఇబ్బంది కలిగేలా దుశ్చర్యలు, పిచ్చి చేష్టలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇలాంటి వారిపై కేసులతో చట్టాలు స్వాగతం పలుకుతాయని, జాగ్రత్త అంటూ హెచ్చరించారు. యూట్యూబర్ మహాదేవ్‌పై BNS 292,125తోపాటు పలు సెక్షన్ల కింద కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

పిచ్చి ముదిరితే కేసులే..

సోషల్ మీడియాలో పాపులార్ కావడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో కొందరు పైత్యం ప్రదర్శిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిగా రీల్స్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. యూట్యూబర్ హర్ష కూడా పిచ్చి రీల్ ఒకటి చేసి రెచ్చిపోయాడు. కూకట్‌పల్లిలో డబ్బులను గాల్లోకి ఎగిరేసి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అక్కడున్న కొంతమంది డబ్బులను తీసుకోవడానికి ఎగబడ్డారు. ఒక్కసారిగా జనం పోగవడంతో రోడ్లపై వెళ్తున్న వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అతను తీసిన వీడియోలు సోషల్ మీడియాలో పెట్టాడు. ఈ వీడియోలు వైరల్ అయ్యాయి.

ప్రజావాణికి 1,150 దరఖాస్తులు...

హైదరాబాద్, ఆగష్టు 23 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1150 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610, విద్యుత్ శాఖ, సింగరేణి కి సంబంధించి 115, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 85, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు తమ దృష్టిని పరిశోధనలవైపు మళ్ళించాలి

హుస్నాబాద్, ఆగస్టు 23, (తెలంగాణ కెరటం ప్రతినిధి) విద్యార్థులు, వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేసి సమాజానికి ఉపయోగపడేలా తయారు కావాలని హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపన్యాసకురాలు కె.రాజ్యలక్ష్మి ఆకాంక్షించారు. శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉపన్యాసకురాలు కె.రాజ్యలక్ష్మి ముఖ్య అతిదిగా విచ్చేశారు. అంతరిక్షయానం పరిశోధనలు – ఉపగ్రహాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు పరిశోధనలవైపు దృష్టి సారించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. చంద్రయాన్-3 ద్వారా ప్రపంచ దేశాలన్ని భారత్ వైపు చూశాయని, ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన కృషి వల్ల చంద్రయాన్-3 చంద్రమండలం దక్షిణ ధృవంపై దిగిన మొదటి ఉపగ్రహం మన దేశానిదేనని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రవేత్తల కృషిని గుర్తిస్తూ, వారి నుండి స్ఫూర్తిని పొందాలని అన్నారు. శాస్త్ర సాంకేతికలను అందిపుచ్చుకుని మనము కూడ నిజ జీవితంలో సమస్యలకు పరిష్కారాలను చూపాలని సూచించారు. విజ్ఞానశాస్త్రం అనేక సమస్యలకు పరిష్కారము చూపిందని, రోజు రోజుకు అది నూతనత్వం వైపు పరుగులు తీస్తూ, అనేక సౌకర్యాలను అన్ని రంగాల్లో కలుగజేస్తుందన్నారు. ఆన్‌లైన్ క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి తోపాటు ఉపాధ్యాయులు మార్కండేయ, శ్రీధర్, వీరారెడ్డి, సువర్ణలీల, రాజేందర్, రమేశ్, సుబాష్, వెంకటమల్లు, రాజమల్లు, రజిత, రాజయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలని బాల్కొండ పోలీసుల అవగాహన

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రజలు ఆగస్టు 23 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం బోదెపల్లి గ్రామంలోని శివాజీ విగ్రహం వద్ద గ్రామ ప్రజలకు ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులు లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని హెడ్ కానిస్టేబుల్ విట్టల్ అవగాహన కల్పించారు , ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయికుమార్, హోంగార్డు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారిగా తిరుమల ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: నిజామాబాద్ జిల్లా ఆత్మపిడిగా పనిచేసిన తిరుమల ప్రసాద్ బదిలీపై కామారెడ్డికి వచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రుణమాఫీ అర్హత గల రైతులందరికీ అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత

తెలంగాణ కెరటం ఆగస్టు 22 ఆసిఫాబాద్ : ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహిస్తూ చేయూత అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మండల సమాఖ్య కార్యాలయం నందు మహిళ సంఘాలచే ఏర్పాటు చేయనున్న బల్క్ మిల్క్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళ శక్తి పథకంలో వివిధ రకాల వ్యాపార అంశాలను పొందుపరిచి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మీ –సేవా కేంద్రాలు, పౌల్ట్రీ ఫార్మ్, చేపల పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్లు తదితర అనేక అంశాలను మహిళా శక్తి పథకంలో పొందుపరచడం జరిగిందని, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కి సంబంధించిన డి. ఆర్. సి. సి. సెంటర్ ను పర్యవేక్షించి ఎన్.జి.ఓ.స్ భాగస్వామ్యంతో త్వరితగతిన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. త్వరలో మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయనున్న అనిమల్ బర్త్ సెంటర్ ను పర్యవేక్షించి తక్షణమే పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఈ క్రమంలో జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మండల తహసిల్దార్, పశు వైద్యశాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి(ఆగస్టు 23) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి డ్రగ్స్ నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమాజంలో చాలా మంది డ్రగ్స్ కు బానిసలై తన జీవితాలను పాడు చేసుకుంటున్నారు అందుకుగాను తెలంగాణ ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గమనించి డ్రగ్స్ అనే పదం మన తెలంగాణలో వినపడకుండా చేయాలనేది తెలంగాణ ప్రభుత్వం మరియు మా ముఖ్యమంత్రి గారి ముఖ్య ఉద్దేశం అందుకుగాను డ్రగ్స్ ని ఎవ్వరు అలవాటు పడద్దు బానిసలుగా మరరాదు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మరియు జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బిచ్కుంద లోని ఎంఎల్ఎస్ పాయింట్ ను సందర్శించిన

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఎమ్ఎల్ఎస్ పాయింట్ లో నిల్వ ఉన్న రేషన్ బియ్యం, చక్కెర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిచ్కుంద, మద్దునూర్, పెద్దకొడప్ గల్, డోంగ్లి, జుక్కల్ మండలాలకు ఇక్కడి నుంచి నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తామని అధికారులు చెప్పారు. వసతి గృహాలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని పరిశీలించారు.

జర్నలిస్ట్ ఆస్క రాజు ను పరామర్శించిన

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్

దుబ్బాక:ఆగస్టు23,(తెలంగాణ కెరటం)ి ద్దిపేట జిల్లా దుబ్బాక మండల దిశ పత్రిక జర్నలిస్ట్ ఆస్క రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ శుక్రవారం రోజున రాజును పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితినీ తెలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ అస్కా రవి,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, సంఘం ప్రభాకర్, యడారం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాల

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: బాన్సువాడ: ఎలాంటి తప్పిదాలు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బాన్సువాడ పట్టణంలో ఎల్ఆర్ఎస్ విధానాన్ని శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి ముందస్తు సమాచారం ఇచ్చి క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సర్వే నంబర్, ప్లాట్ నెంబర్, రోడ్డు విస్తరణ వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. పరిశీలనలో స్థలం ప్రభుత్వానిదా, ప్రైవేటుదా అనేది నిర్ధారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, తహసీల్దార్ వరప్రసాద్, ఇరిగేషన్ ఏఈ గజానంద్, ఎంపీడీవో బషీరుద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగులలైజేషన్ స్కీం) దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం శివారులో గల 374, 375 సర్వే నంబర్ల లో ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్ ఆర్ ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమాని ప్లాట్ కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ కొలతలు చేయించి కలెక్టర్ కు చూపించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరిస్తారని విషయాన్ని కలెక్టర్ కు ఫోన్ ద్వారా చూపించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి ఆమె సూచించారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తు కు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని ఆమె తెలిపారు.

పిట్లంలో సి పీ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 23 పిట్ల%శీ% మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎస్ బ్లాక్ డే సందర్భంగ టీఎస్ సి పి ఎస్ ఇ యు పిట్ల%శీ% మండల శాఖ ఆధ్వర్యంలో టీచర్లు నల్ల భ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పిట్లం మండలం పి ఆర్ టీ యు శాఖ ప్రధాన కార్యదర్శి సి. నారాయణ మాట్లాడుతూ సిపిఎస్ విధానం అనేది ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు ఒక పెను భూతం లాంటిదని ఆయన అన్నారు. సిపిఎస్ విధానం వలన ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబానికి తీవ్రమైన అన్యాయం ఎదురవుతుందని వారికి ఎలాంటి పెన్షన్ లేకుండా కుటుంబం మొత్తం రోడ్లమీదకి దిగజారి పరిస్థితి వచ్చిందని అని ఆయన అన్నారు.. కార్యక్రమంలో సిపిఎస్ కోశాధికారి రామకృష్ణ, సిపిఎస్ మండల బాధ్యులు హనుమ నారాయణ, పి ఆర్ టి యు టి ఎస్ సభ్యులు లలిత, జ్యోతి, సంగమేశ్వర్, బాల్ సింగ్, స్వరూపా, కమల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని నింపాలి

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. యంగ్ ఆరేటర్ క్లబ్స్ ద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీసి స్టేజ్ ఫీయర్ ను పోగొట్టేలా ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా ప్రోత్సహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రూపొందించనున్న యంగ్ ఆరేటర్ క్లబ్స్ నిర్వహణపై స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాలలో కొనసాగుతున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ గరిమ నరులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మమేకమై శిక్షణలో నేర్చుకున్న అంశాలు, కృత్యాలను తరగతి గదుల్లో అమలుపరచాలని, ఆంగ్ల మాధ్యమం కేవలం పాఠశాల బోర్డుల్లో(నామఫలకాల్లో) పరిమితం కాకూడదని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థి మార్కులతో సంబంధం లేకుండా ఆంగ్లంలో మాట్లాడగలగడమే మన పనితీరుకు ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. గత విద్యాసంవత్సరం అమలు పరచిన ఫోనిక్స్ ద్వారా ప్రాథమిక స్థాయిలో గణనీయమైన మార్పు ఉందని విద్యార్థులు ఆంగ్లంలో తప్పులు లేకుండా చదవడం ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని చెప్పడానికి నిదర్శనమని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రతీ తరగతిలో విద్యార్థుల్లో ఆంగ్ల భాష సామర్థ్యాలు మెరుగవ్వాలని అందుకు నిర్ణీత లక్ష్యం ఆధారంగా ప్రణాళికను అమలుపరుద్దామని, ప్రతీ వారం రెండు రోజులు దీని కోసం ప్రత్యేకంగా కేటాయించాలన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు గుణాత్మక విద్యా సాధనలో తమవంతు పూర్తి శ్రమ చేయడం ఆనందాన్ని ఇచ్చిందని, ఇలాంటి మహోన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నా వంతు సహకారం తప్పక ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. శిక్షణలో పాల్గొన్న కొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లాలో నాణ్యమైన విద్య అందించేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవను అభినందిస్తూ, ఈ మనో ధైర్యంతో మరింత మెరుగైన ప్రమాణాలు సాధిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమ రూపాలకల్పనలో విద్యాశాఖకు సహకారం అందిస్తున్న భారత్ దేఖో, ఆలోకిత్, మంత్ర, శిక్ష లోకం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీ ఈఓ అబ్దుల్ ఘని, ఏ ఎమ్ ఓ విద్యాసాగర్, ఎ ఏస్ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిచ్కుంద మండల కేంద్రంలోని ఐటిఐని సందర్శించిన

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: బిచ్కుంద మండలంలోని ఐటిఐ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాల గురించి ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. మొదటి సంవత్సరం ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అధ్యాపకులు అందరూ ఉన్నారా అని ఆరా తీశారు. రెండవ సంవత్సరం ఐటిఐ చదువుతున్న విద్యార్థులను భవిష్యత్తులో మీరు ఎలాంటి ఉద్యోగాలు చేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిషన్, మెకానిక్ ఉద్యోగాలు చేస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ రంగంలో రెండేళ్లు చదివితే ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు.

బిచ్కుంద కస్తూరిబా పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టం

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: బిచ్కుంద కస్తూరిబా పాఠశాలలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల మరమత్తు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. విద్యార్థులు తాగునీటి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కుళాయిలను చూశారు. వంటగది, విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికారాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రెండు మొక్కలను దత్తత తీసుకొని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రాజు, డిపిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో గోపాల్, ఎంపీవో అబ్బ గౌడ్, ప్రిన్సిపల్ రాగిణి, అధికారులు పాల్గొన్నారు.

బిచ్కుంద సిహెచ్ని ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: ఆస్పత్రిలోని మహిళ, పురుష రోగులు ఉండే వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మందుల గది, ల్యాబ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. వైద్యుల పనితీరు ను పర్యవేక్షకురాలు విజయలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. డెంగీ, చికెన్ గున్యా, మలేరియా, అతి సారా వంటి వ్యాధులు రాకుండా ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై వర్షం నీరు నిలవకుండా చూడాలన్నారు. మురుగునీటి గుంతలు ఉంటే లార్వాలు వేయాలని సూచించారు. గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని కోరారు.

భక్తులను మంత్రముగ్ధుల్ని చేసిన అన్నమయ్య సంకీర్తనలు

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగన్ను 23 చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వావిలాల నాగరాణి బృందం చే తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి అలాగే వావిలాల శ్రీనిధి ఆలపించిన తందనాన భలే తందనాన భలే తందనాన అను అన్నమయ్య సంకీర్తన శ్రోతల్ని అలరించాయి శనివారం రోజున శ్రీనివాస కళ్యాణం హరికథ కాలాక్షేపం ఉంటుందని వావిలాల నాగరాణి తెలిపారు గొల్లపల్లి లక్ష్మీ రాజు ,,ఫ్లూట్, దంతుల మనోహర్ ,మృదంగం వాయిద్యం చక్కగా అందించారు, చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ అర్చకులు శేషం నరసింహాచార్యులు,, నవీన్ కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది కంది శంకర్, ఎనగందుల రాజయ్య, అనిల్ కుమార్,నిఖిల్, బొల్ల బత్తిని రవీందర్, సత్యనారాయణ, సంపత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు,

ప్రజలకు, రైతులకు ప్రయోజనకారిగా ఉండే విధంగా ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా పధాన ప్రతినిధి ఆగస్టు 23: శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం 2024 అమలుపై వివిధ వర్గాల ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన చర్చా వేదికలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం అందరితో సమాలోచన చేసి చట్టం తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ చర్చా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన హక్కుల రికార్డు బిల్లు 2024 రూపకల్పన సందర్భంగా న్యాయవాదులు, రైతులు, రైతు సంఘాలు, రైతులు, పదవీ విరమణ చేసిన అధికారులు, సిబ్బంది, మేధావులు ఇలా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయ సేకరణకు చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.నూతన చట్టం తేవడం ద్వారా రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం చట్టం రూపకల్పనలో క్షేత్రస్థాయిలో ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవాలని,ఈ నూతన ముసాయిదా చట్ట రూపకల్పనలో భాగంగా అభిప్రాయ సేకరణలో ఇచ్చిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్ట రూపకల్పనలో భాగంగా ప్రభుత్వం అభ్యంతరాలు సలహాలు, సూచనలు కొరకు ప్రభుత్వం వెబ్ సైట్ కూడా అందుబాటులోకి తెచ్చిందని వెబ్సైట్లో కూడా మీ యొక్క సలహాలు సూచనలు ప అందజేయాలని ఆయన సూచించారు.రైతులకు స్వేచ్ఛగా సక్రమంగా హక్కులను కల్పించే చర్యల్లో ఇలాంటి చర్చా వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి గోవింద్ అన్ని మండలాల తాసిల్దారులు,న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు,రైతు సంఘాల నాయకులు, రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చే యోస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం 2024 అమలుపై వివిధ వర్గాల ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన చర్చా వేదికలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం అందరితో సమాలోచన చేసి చట్టం తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ చర్చా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన హక్కుల రికార్డు బిల్లు 2024 రూపకల్పన సందర్భంగా న్యాయవాదులు, రైతులు, రైతు సంఘాలు, రైతులు, పదవీ విరమణ చేసిన అధికారులు, సిబ్బంది, మేధావులు ఇలా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయ సేకరణకు చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నూతన చట్టం తేవడం ద్వారా రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం చట్టం రూపకల్పనలో క్షేత్రస్థాయిలో ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవాలని,ఈ నూతన ముసాయిదా చట్ట రూపకల్పనలో భాగంగా అభిప్రాయ సేకరణలో ఇచ్చిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్ట రూపకల్పనలో భాగంగా ప్రభుత్వం అభ్యంతరాలు సలహాలు, సూచనలు కొరకు ప్రభుత్వం వెబ్ సైట్ కూడా అందుబాటులోకి తెచ్చిందని వెబ్సైట్లో కూడా మీ యొక్క సలహాలు సూచనలు ప అందజేయాలని ఆయన సూచించారు. రైతులకు స్వేచ్ఛగా సక్రమంగా హక్కులను కల్పించే చర్యల్లో ఇలాంటి చర్చా వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో,వ్యవసాయ అధికారి గోవింద్ అన్ని మండలాల తాసిల్దారులు,న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు సంఘాల నాయకులు, రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 దోమ మండల గుండాల గ్రామవాసులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతునగర్ జగత్ రెడ్డి కుమారుని సుజాత వెంకటరామిరెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఉప్పుల మహేశ్వర్ రెడ్డి జెడ్పిటిసి నాగిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ గురుమిట్కల మల్లేష్ సొసైటీ చైర్మన్ దాతనంగారి ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి మున్సిపల్ చైర్మన్ సురేందర్ అన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్ తదిరులు పాల్గొనడం జరిగింది...

వ్యవసాయం చేసే రైతులందరికీ రుణ మాఫీ ఇవ్వాలి...

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 దోమ... షరతులు లేకుండా వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలని కోరుతూ దోమ మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది కేటీఆర్ పిలుపు మేరకుదోమ మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రైతులు పార్టీ నాయకులు పెద్ద యెత్తున పాల్గొని ఎస్బిఐ బ్యాంక్ ముందు రైతులనదరికి రుణాలు మాఫీ చేయాలని మాఫీ వచ్చిన రైతుల ఖాతాల్లోబ్యాంకర్లు నగదు జమచేయడం లేదని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి ఆరోపించారు ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డ్ ప్రామాణికం కాకుండా రెండు లక్షల ఋణాలు మాఫీ చేయాలని బీ అరెస్ నేతలు మల్లేశం లక్ష్మయ్య రాములు ఆంజనేయులు లు పేర్కొన్నారు బ్యాంక్ నుండి రైతులతో బస్టాండ్ దగ్గర ర్యాలీగా వెళ్లి రోడ్ పై రైతులు నేతలు బై ట యించారు అనంతరం సీఎం దిస్టీ బొమ్మను దగ్ధం చేశారు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ అన్ని గ్రామాల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

విద్యార్థులకు వాటర్ గ్లాసులు పంపిణీ

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 దోమ మండల పరిధిలోని తిమ్మాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ తాగడానికి గ్లాసులు డొనేట్ చేసిన అంగన్వాడి ఆయా సి.రేఖ మరియు విఓఏ సి .ఆంజనేయులు వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన నా తరపున ఎలాంటి సహాయమైన చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో సైంటిస్ట్ గా ఎదిగి ఇస్రో లో చేరి దేశానికి సేవ చేస్తాం

దుబ్బాక:ఆగస్టు23,(తెలంగాణ కెరటం)జాతీయ స్పేస్ డే సందర్భంగా దుబ్బాక టిఆర్ఎస్ఎంఏ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున దుబ్బాక పట్టణంలో ని స్థానిక సిద్ధార్థ కాన్వెంట్ స్కూల్ నందు విద్యార్థుల కు మన ఇస్రో చేపట్టిన అనేక ప్రయోగాల గురించి తెలియచేయటం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ,మేము కూడా మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో సైంటిస్ట్ గా ఎదిగి ఇస్రో లో చేరి దేశానికి సేవ చేస్తామని, అదే విధంగా ప్రజలకు ఉపయోగపడే ప్రయోగాలు చేసే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల టిఆర్ఎస్ఎంఏ కె.రవీందర్,ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన బుచ్చిరెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 23 నోపేట్ మండల్ బుచ్చిరెడ్డి సీనియర్ నాయకులు మూడో విడత ముచ్చటగా గడ్డం ప్రసాద్ కుమార్ కు నవపేట్ లో పాలభిషేకం కార్యక్రమంలో నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసిన బుచ్చిరెడ్డి బదిలీలు పాల్గొనడం జరిగింది...

బిఆర్ఎస్ నాయకులు బూటకపు ధర్నాలు మానుకోవాలి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,23 : బిఆర్ఎస్ నాయకులు బూటకపు ధర్నాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హితవు పలికారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ గురువారం కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రైతులతో కలిసి ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది ఏళ్ల పాలనలో మీరు రైతులకు ఏం చేశారో చెప్పాలని, నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. కేవలం మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను రైతులను పక్కదో పట్టించడం కోసం ఇలాంటి ధర్నాలు చేయడం విడురంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలు రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుంటే అది చూచి జీర్ణించుకోలేక ఇలాంటి ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కల్లూరు గ్రామానికి చెందిన వనతడుపుల అంజయ్య, మాదాపూర్ మాజీ సర్పంచ్, జోగిని పెల్లి మాజీ సర్పంచ్, చిన్న మేట్పల్లి మాజీ సర్పంచ్ తో పాటు మరికొంతమంది బిఆర్ఎస్ నేతలకు రుణమాఫీ అయ్యిందని, అలాంటి వ్యక్తులు బూటకపు ధర్నాలో కూర్చోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాంటి వారికి అయిన రుణమాఫీని తిరిగి మళ్ళీ ప్రభుత్వానికి సరెండర్ చేస్తారా..అని ప్రశ్నించారు. గురువారం జరిగిన ధర్నాలో రుణమాఫీ అయిన బిఆర్ఎస్ నాయకులను కూర్చోబెట్టుకోవటం ఏంటని, దీనికి ఎమ్మెల్యే సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. గతంలో మీరు చేస్తామన్న రైతు రుణమాఫీ ఎంత మందికి చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడమే కాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొన్ని బ్యాంకుల్లో రుణమాఫీ జమ కాలేదని అవి కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో మీకంటే మెరుగ్గానే విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు గంగాధర్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం, పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, బన్న రాజేష్, సహాయ కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జి వాసం అజయ్, చిట్యాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ సంఘ లింగం, సోగ్రాభి, కటుకం దివాకర్, రాకేష్, రషీద్, పసుల కృష్ణ ప్రసాద్, మధు, నేతి శ్రీనివాస్, కరిపెల్లి అజయ్, క్యాస సంజీవ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్వ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎల్ నర్వ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలున్న నేరుగా నన్ను సంప్రదించవచ్చని ఎస్పి సూచించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ అధికారి మహిళా కానిస్టేబుల్ దేవీతో మాట్లాడుతూ.. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కి ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని మరియు ఆన్లైన్లో నమోదు చేసే విధానం గురించి అడిగి తెలుసుకుని పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుకు రిసిప్ట్ తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినంత గా ప్రతి ఒక్కరు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టీఎస్ పిఓపిఎఫ్ ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాలు తనిఖీలలో సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామాలలో సీసీ కెమెరాలు సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనల పైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పై కుర్మయ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా బిల్లు పై అవగాహన సదస్సు

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 23 ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముసాయిదా బిల్లు పై అవగాహన సదస్సు కార్యక్రమంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మ్మెల్సీ మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ,జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్ మరియు ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్న డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తదిరులు పాల్గొనడం జరిగింది...

ధర్నాలు చేస్తున్నది రైతులు కాదు, రాజకీయ నిరుద్యోగులు- తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

రాజకీయ లబ్ధి కోసమే రైతుల ముసుగులో రోడ్ల పైకి వస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ లేకుండా ధర్నా నిర్వహించడం విడ్డూరంగా ఉంది.స్థాయికి మించి మాట్లాడితే గుర్తింపు వస్తుందని రెచ్చగొట్టే ప్రయత్నం.రోహిత్ రెడ్డి ఇచ్చిన తప్పుడు ప్రాసీడింగ్స్ తో అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజలు, చివరికి రోహిత్ రెడ్డి పక్కన ఉన్నవాళ్లు కూడా మోసపోవడం జరిగింది అప్పటి పీసీసీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ విముక్తి చేయాలనే లక్ష్యంతో మూడు విడతలుగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసం ముఖ్యమంత్రి రేవంత్చేయడంజరుగుతుందని గుర్తు చేశారు మూడు విడతల్లో కలిపి జిల్లా వ్యాప్తంగా 89435 మంది లబ్ధిదారులకు 744 కోట్ల రూపాయలు ఇందులో తాండూర్ నియోజకవర్గానికి రెండు విడుదల్లో కలిపి 14139 మంది

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని కుటుంబ సభ్యులకు రెండు లక్షల ఎల్ఓసి అందించిన

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 : నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన సింగారం రాజన్న తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు వైద్య ఖర్చులకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ను సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి ని బాధితుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

పత్తి చెనును చంపేసిన గుర్తు తెలియని దుండగులు

తెలంగాణ కెరటం ఆగస్టు 22 కౌటాల : మండలం వీర్ధండి గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి పత్తి పంటను మందు కొట్టి చంపేశారు. మహారాష్ట్ర గడచిరోలి జిల్లా చింతల పెట్ గ్రామానికి చెందిన డో%శీ%గ్రే మహాదేవ్ కు విర్ధండిలో సర్వే నంబర్ 47 తన 10 ఎకరాల భూమి లో పత్తి పంట సాగుచేస్తున్నాడు. రోజు వారీగా శుక్రవారం ఉదయం పురుగుల మందు,గడ్డి మందు కొట్టడానికి తన చెనుకు వచ్చేసరికి పత్తి చెట్లు మొత్తం చనిపోయి ఉండడంతో కన్నీటి పర్యంతమయి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. స్పందించిన ఎస్ఐ దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేస్తానని తెలిపారు. రైతు నాందేవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు వ్యవసాయానికి దాదాపుగా 4 లక్షలు ఖర్చు చేశానని తెలిపారు.

ముడుమాల్ గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసు విచారణ.

తెలంగాణ కెరటం కృష్ణా మండల ప్రతినిధి. కృష్ణ పోలీస్ స్టేషన్ లో ఈనెల 19 వ తేదీన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కాగా అట్టి విచారణలో భాగంగా శుక్రవారం సాయంత్రం నారాయణపేట డిఎస్పి ఎన్ లింగయ్య కృష్ణ మండలం, ముడుమల్ గ్రామాన్ని సందర్శించి, అక్కడి ప్రజలతో మరియు బాధితుల వద్ద మాట్లాడి ఎస్సీ ఎస్టీ కేసుని విచారించారు. అట్టి కేసులో నిందితులుగా ఉన్న వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. డిఎస్పి తో పాటు కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ ,పోలీసు సిబంది ఉన్నారు.

చంద్రయాన్ విజయానికి ఏడాది పూర్తి.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి చంద్రుడి పైన చంద్రయాన్ -3 విజయవంతంగా లాండింగ్ అయిన మధుర క్షణాలు ప్రతి భారతీయుడు గుండెల్లో నింపుకునే రోజైన ఆగస్టు 23 వ తేదీకి ఒక సంవత్సరం పూర్తయినందున అంతరిక్ష దినోత్సవాన్ని యావత్ భారతదేశం జరుపుకుంటుందనీ పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలను ఉద్దశించి మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలో విశేష కృషి చేసిన వ్యవస్థ ఆధ్యుడు శ్రీ విక్రమ్ సారాభాయ్ ని భారతీయ శాస్త్రవేత్తలను కీర్తించుకోవాల్సిన సుదినం అన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచ దేశాలతో పోటీపడి అతి తక్కువ ఖర్చుతో విజయవంతమైన ప్రయోగాలు చేస్తూ, ప్రపంచ దేశాలకు సైతం సహాయ సహకారాలు అందిస్తున్నందుకు భారతీయులుగా మనం గర్వపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు జరుపుకున్నారు. భారత కీర్తి పతాకాన్ని అంతరిక్షంలో సైతం ఎగరవేస్తున్న శాస్త్రవేత్తల కృషిని ఆయన విద్యార్థులకు వివరించారు.

రైతు రుణమాఫి గురించి మాట్లాడే అర్హత హరీష్ రావుకు లేదు

దుబ్బాక:ఆగస్టు23,(తెలంగాణ కెరటం)రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని, బ్యాంకులు,అధికారులు ఏమైనా తప్పు చేస్తే.వాటిని సరిదిద్దే ప్రక్రియ కొనసాగుతోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే మాఫీ ఆగిందన్నారు.రుణమాఫీ పొందలేని రైతులు వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారం పోయిందని ప్రతిపక్ష పార్టీల నేతలు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు రైతుల గురించి మాట్లాడనివారు, ఇవాళ రైతుల జపం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

జీవదాన్ యాజమాన్యంపై అగ్రహం

-కంపుకొడుతున్న టాయిలెట్స్ పై చైర్మన్ ఆగ్రహం
-పాఠశాలలో రిజిస్టర్స్, ఇతర తనిఖీలకు అడ్డు పడ్డ నిర్వాహకులు

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి రోడ్డులో గల జీవదాన్ హైస్కూల్ ను మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్ సుజాత, సిబ్బంది తో కలిసి ఆకస్మికంగా తనిఖీల నిమిత్తం వెళ్లారు. శుక్రవారం జీవదాన్ పాఠశాలకు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలకు వెళ్లిన సమయంలో పలు విషయాలు బహిర్గతం కావడంతో మునిసిపల్ చైర్మన్ గడ్డం ఇండప్రియ, కమిషనర్ లు యాజమాన్యం తిరుపై అగ్రహం వ్యక్తం చేశారు. జీవదాన్ పాఠశాలలో ఉపాధ్యాయుల,, సిబ్బందికి సంబందించిన బాత్ రూమ్స్, టాయిలెట్స్ సక్రమంగా ఉండగా విద్యార్థులకు సంబందించిన టాయిలెట్స్ మురికి కూపంగా, దుర్గంగద భరీతంగా ఉండటంపై మున్సిపల్ చైర్మన్ యాజమాన్యంపై అగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్స్ ఇలాగే ఉంచుతారా అంటూ అసహనం వ్యక్తం చేసి వెంటనే బాత్ రూమ్స్, టాయిలెట్స్ క్లినింగ్ చేయించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా టాయిలెట్స్ లేకపోవడంపై ప్రశ్నించారు. విద్యార్థినిలకు సౌకర్యాలు లేకపోవడం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు వసూళ్ల మీద ఉన్న శ్రద్ద పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ద్రుష్టి పెట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలకూ రికార్డ్, రిజిస్టర్, విద్యార్థుల సంఖ్యలకు సంబందించిన రికార్డ్ చూయించాలని ప్రిన్సిపాల్ ను కోరగ చూయించకపొగ నిర్లక్ష్య సమాధానాలు చెప్పడం పై ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు మున్సిపల్ చైర్మన్ ఫోన్ లో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలు, మౌలిక వసతుల సమస్యలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫోన్ లో మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా ఫిర్యాదు చేశారు. విద్యార్థుల తల్లీ దండ్రులు సైతం పాఠశాలలో వసతులపై తెల్సుకోవాలని సూచించారు. చైర్మన్ వెంట,ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు ,ఎంఈఓ ఎల్లయ్య,అగ్నిమాపక అధికారి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుల పైనుంచి భారీ వర్షాల కారణంగాప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: కామారెడ్డి జిల్లాలో 27 రోడ్లలో కల్వర్టుల పైనుంచి భారీ వర్షాల కారణంగా వరద నీరు వెళ్లే అవకాశం ఉన్నందున అక్కడ ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు వస్తే ప్రజలు కల్వర్టుల గుండా రాకుండా చూడాలని తెలిపారు. కల్వర్టుల వద్ద వరద నీరు వస్తే ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలు రాకుండా కల్వర్టుల వద్ద భారీ గేట్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రవిశంకర్, డిపిఓ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

పబ్లిక్‌లో అలా చేస్తే చుక్కలే..

ప్రస్తుతం యువత పరిస్థితి ఎలా తయారైందంటే.. ఒక్క పూట తినకుండా అయినా ఉండగలరు కానీ.. సోషల్ మీడియా లేనిదే బతుకు భారమనేలా పరిస్థితి తయారైంది. ఉదయం లేచిన దగ్గర నుంచి నేటి యువత సోషల్ మీడియా వెనుక పరుగులు తీస్తున్నారు. పొద్దున లేచింది మొదలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో షార్ట్స్, రీల్స్ అంటూ సెల్?ఫోన్ పట్టుకుని చక్కర్లు కొడుతున్నారు. సరే ఎవరిష్టం వారిది అనుకున్నా.. తమ రీల్స్, షార్ట్స్ లైకుల కోసం మరీ తెగించేస్తున్నారు. ప్రాణాలకు తెగించి రిస్క్ చేసేది కొంతమంది అయితే.. పక్కోడి ప్రాణాలను సైతం రిస్కులో పెట్టే మహానుభావులు మరికొంత మంది. తమ యూట్యూబ్ ఛానెల్‌కు సబ్‌స్క్రైబర్లు పెంచుకునేందుకు, తమ రీల్స్‌కు వ్యూస్ తెచ్చుకునేందుకు పబ్లిక్ ప్లేసులను సైతం వాడేస్తున్నారు. బహిరంగ స్థలాలలో రీల్స్, షార్ట్స్ తీస్తూ జనాలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఆయితే ఇలాంటి వారికి తెలంగాణ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో రీల్స్ చేస్తూ పబ్లిక్ న్యూసెన్స్ చేసే వారి మీద కేసులు పెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వీడియోల కోసం సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బంది పెట్టొద్దని పోలీసులు సూచించారు. రీల్స్ కోసం ప్రజలకు ఇబ్బంది కలిగేలా పిచ్చి చేష్టలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు పబ్లిక్ ప్లేసులో నోట్లు వెదజల్లుతూ న్యూసెన్స్ క్రియేట్ చేసిన మహాదేవ్ అనే యూట్యూబర్ మీద కేసులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. మహాదేవ్‌పై పలు సెక్షన్ల కింద కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు హైదరాబాద్ పోలీసులు తెలిపారు. ఇక విషయానికి వస్తే హర్ష అలియాస్ మహాదేవ్ అనే యూట్యూబర్ కూకట్‌పల్లి ప్రాంతంలో ట్రాఫిక్ మధ్య నోట్లు వెదజల్లుతూ ఓ వీడియో చేశాడు. ఈ వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. అయితే తన రీల్స్ కోసం, వ్యూస్ కోసం సదరు యూట్యూబర్ నోట్లు అలా గాలిలోకి విసిరేస్తూ వీడియో తీయగా.. దీనిపై నెటిజనం నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. రీల్స్ పిచ్చితో మహాదేవ్ అలా చేసినప్పటికీ నోట్ల కోసం ప్రజలు ఎగబడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనే ఆందోళనలు, అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇలాంటి చర్యలను ప్రోత్సహించకుండా ఆ యూట్యూబర్ మీద పోలీసులు చర్యలు తీసుకోవాలనే వాదనలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మహాదేవ్ మీద కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

హెల్మెట్ లేకుండా ఎస్పీ కార్యాలయం ఆవరణలోకి ప్రవేశం లేదు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణ గేటు వద్ద హెల్మెట్ ధరించాల్సిందేనని బ్యానర్ ప్రదర్శించారు .హెల్మెట్ లేకుండా ఎస్పీ కార్యాలయం ఆవరణలోకి ద్విచక్ర వాహనదారులకు ప్రవేశం అనుమతి లేదంటూ ముందస్తు సూచనలు చేశారు ఇది ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.

వర్షానికి పాడైపోయిన రోడ్లపై మొరం పోయించిన గ్రామపంచాయతీ కార్యదర్శి

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 23 చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలోని పలు రోడ్లు దెబ్బ తినడం జరిగింది ప్రజలు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్ చొరవ తీసుకొని దెబ్బతిన్న రోడ్లపై ట్రాక్టర్ల ద్వారా మొరం తీసుకువచ్చి దెబ్బతిన్న రోడ్లపై పోయించి రోడ్లను బాగు చేయడం జరిగింది సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి గ్రామంలో వర్షాలకు పాడైపోయిన రోడ్ల పైన మొరం పోయించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కి గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు

బిచ్కుంద మండల కేంద్రంలోని పేర్లె ప్రకృతి వనాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: గతంలో ప్రకృతి వనంలో నాటిన మొక్కలు వృక్షాలుగా మారి నీడను అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. చెరువు కట్ట పై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ను ఆదేశించారు. ప్రకృతి వనంలో నడిచేదారి కొన్నిచోట్ల గుంతలు ఏర్పడ్డాయని , వాటిని తక్షణమే పూడిచి వేయాలని సూచించారు. రైతు వేదికలో రెండు లక్షల రుణమాఫీ కి సంబంధించి ఫిర్యాదుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. తమకు రుణమాఫీ కాలేదని కొందరు రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వారి ఫిర్యాదులు వ్యవసాయ శాఖ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత గల రైతులందరికీ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఇవ్వనుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి రాజలింగం, ఏఈఓ లు శ్రీలేఖ, భాను ప్రశాంత్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

పేరిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు అంబులెన్స్ లోనే డెలివరీ చేసిన సిబ్బంది.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎస్.కె ఫరీద్ భార్య ఇస్రాత్ బేగం(20) శుక్రవారం రాత్రి పురిటినప్పుడతో బాధపడుతుండగా అమ్రాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆసుపత్రి సిబ్బంది ఆమెను పరిశీలించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 ఆమ్లెట్ సిబ్బంది పైరేట్ బషీర్ నాగేష్ అక్కడికి చేరుకుని అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికం కావడంతో ఈ ఆర్ సి పి డాక్టర్ షర్మిల సూచనల మేరకు అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ చేశారు ఇస్రాత్ బేగం ఆడ శిశువుకు జన్మనిచ్చింది మహిళ బంధువులు 108 సిబ్బందిని అభినందించారు. అదే సమయంలో అక్కడ ఉన్న జనరల్ మేనేజర్ బోయిని శ్రీను పైలెట్ బషీర్ మరియు నాగేష్ ని అభినందించారు.

తెలంగాణలోని ఆడపడుచులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్

తెలంగాణలోని ఆడపడుచులకు రేవంత్ రెడ్డి సర్కార్ భారీ శుభవార్త వినిపించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లబ్దిదారులకు ఎట్టకేలకు తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో కొత్తగా పెళ్లయిన వధువులకు.. బీసీ, ఈబీసీ కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి ప్రభుత్వం రూ. 1225.43 కోట్ల నిధులను విడుదల చేసింది. 2024-25 బడ్జెట్‌లో కళ్యాణ లక్ష్మి పథకానికి రూ. 2175 కోట్లు కేటాయించగా.. మొదటి దశలో రూ. 1225.43 కోట్లను రేవంత్ రెడ్డి సర్కార్ విడుదల చేసింది. అయితే.. పెండింగ్ దరఖాస్తులతో పాటు తాజాగా అప్లై చేసుకున్న లబ్దిదారులకు కూడా నిధులు రిలీజ్ చేసింది. అయితే.. కళ్యాణ లక్ష్మి కోసం ఇప్పటి వరకు ఏకంగా 65026 దరఖాస్తులు రాగా.. గత ఆర్థిక సంవత్సరం 31 మార్చి వరకు మరో 31468 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్టు అధికారులు చెప్తున్నారు. కాగా.. వీటిలో ఎమ్మార్వో దగ్గర ఉన్న దరఖాస్తులు 28225 కాగా.. ఆర్డీవో వద్ద 12555 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే.. ఇందులో 208 దరఖాస్తులు వివిధ కారణాలతో రిజెక్ట్ అయ్యాయి. కాగా.. అధికారులు ఎంపిక చేసిన 24038 దరఖాస్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి నిధులు మంజూరు చేయటంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.

బిసి న్యాయవాదుల సదస్సును విజయవంతం చెయ్యండి "ఐఎల్పీఏ"అధ్యక్షులు పొన్నం దేవరాజు గౌడ్.....

తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 23; 25-8-2024 రోజున జవహర్లాల్ నెహ్రూ ఫైనాన్స్ కాలేజ్ ఆడిటోరియం,మాసబ్ ట్యాంక్ హైదరాబాద్ నందు తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయడానికి గాను తెలంగాణ స్టేట్ ఐఎల్పీఏ అధ్యక్షులు పొన్నం దేవరాజు గౌడ్, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ రాజారాం మెట్ పల్లి భార్ ఆసోసియేషన్ను సందర్శించి, మెట్ పల్లి అధ్యక్షులు పుప్పాల లింబాద్రి మరియు ఐఎల్పీఏ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య ఆధ్వర్యంలో పాంప్లేట్ ను ఆవిష్కరించారు.జగిత్యాల జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ న్యాయవాదులు అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఐఎల్పీఏ నాయకులు డాంగే,లక్ష్మి, సుమలత,మెట్పల్లి భార్ ఆసోసియేషన్ ఉపాధ్యక్షులు అలముల రాంబాబు, సురభి అశోక్,తెడ్డు ఆనంద్,ఆకుల ప్రవీణ్,ఆల్ముల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.....

మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో "పందుల" స్వైరా విహారం.....

తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్ట్ 23బీ ప్రభుత్వ హాస్పిటల్స్ అంటేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు దేవుడు ఇచ్చిన వరం... నెలవారి జీతం చేసుకునే వాళ్లకు, రోజు కూలి పని చేసుకునే పేదలకు ఏ చిన్న రోగం వచ్చిన, జ్వరం వచ్చిన వారికి గుర్తుకు వచ్చేది గవర్నమెంట్ హాస్పిటల్స్ యే,అలాంటి హాస్పిటల్స్ లో అపరి శుభ్రత వాతావరణం నెలకొంటుంది అధికారులు పట్టించుకోకపోవడంతో పందులు స్వైరా విహారం చేస్తున్నాయి. వచ్చిన రోగం తగ్గకపోగా, ఈ అపరిశుభ్ర వాతావరణం, పందుల వల్ల కొత్త రోగాలు వచ్చేలా ఉన్నాయని రోగులు, రోగుల తాలూకు మనుషులు వాపోతున్నారు. ఇప్పటికయినా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని కోరుకుంటున్నారు.....

ఉపాధ్యాయ సంఘ భవనాలకు కేటాయించిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23: విద్య రంగానికి కేటాయించాల్సిన డబ్బులు ఉపాధ్యాయ సంఘ భవనాలకు కేటాయించడం సిగ్గుచేటు,భారతీయ విద్యార్థి మోర్చా బి వి యం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ డిమాండ్.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక చాలామంది విద్యార్థులు అవస్థలు పడుతుంటే వాటికి కేటాయించాల్సిన డబ్బులను ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి పిఆర్టియు భవనాలకు 25 లక్షలు కేటాయించడాన్ని భారతీయ విద్యార్థి మోర్చా తీవ్రంగా ఖండిస్తుంది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు లేకుండా కనీస మౌలిక సదుపాయాలు లేకుండా చాలామంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయులు కొరత వలన పాఠశాలలో మూతపడే అవకాశం కనిపిస్తుంది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒక గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడం వల్ల రేకుల షెడ్డులో కొట్టుమిట్టాడుతూ విద్య బోధన చేస్తున్నారు. అలాంటి వాటికి కేటాయించాల్సిన డబ్బులను ఎమ్మెల్సీ గారు ఉపాధ్యాయ సంఘానికి 25 లక్షలు కేటాయించడం అనేది సిగ్గుచేటు. ఒక బాధ్యత గల వృత్తిలో ఉండి విద్యార్థులకు న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులే ఈరోజు వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవడం మానుకోవలి. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి వాటి అభివృద్ధి పై ప్రభుత్వంతో చర్చించిన దాఖలాలు లేవన్నారు.కావున ఎల్లారెడ్డి సంఘ భవనానికి 10 లక్షలు, బిక్నూర్ సంఘ భవనానికి 10 లక్షలు ,కామారెడ్డి సంఘ భవనానికి ఐదు లక్షలు కేటాయించిన నిధులను వెంటనే ఉత్తర్వులను రద్దు చేసి ఆ డబ్బులను స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో విద్యార్థులతో విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని భారతీయ విద్యార్థి మోర్చా బి వి యం గా హెచ్చరిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, ఉపాధ్యక్షులు అర్బన్ ఖాన్,కామారెడ్డి బాద్యులు పెరుమాండ్ల బుల్లెట్, నాయకులు రాజు, రాహుల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీవదాన్ యాజమాన్యంపై అగ్రహం

- కంపుకొడుతున్న టాయిలెట్స్ పై చైర్మన్ ఆగ్రహం

- పాఠశాలలో రిజిస్టర్స్, ఇతర తనిఖీలకు అడ్డు పడ్డ నిర్వాహకులు..

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి రోడ్డులో గల జీవదాన్ హైస్కూల్ ను మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్ సుజాత, సిబ్బంది తో కలిసి ఆకస్మికంగా తనిఖీల నిమిత్తం వెళ్లారు. శుక్రవారం జీవదాన్ పాఠశాలకు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలకు వెళ్లిన సమయంలో పలు విషయాలు బహిర్గతం కావడంతో మునిసిపల్ చైర్మన్ గడ్డం ఇండప్రియ, కమిషనర్ లు యాజమాన్యం తిరుపై అగ్రహం వ్యక్తం చేశారు. జీవదాన్ పాఠశాలలో ఉపాధ్యాయుల,, సిబ్బందికి సంబందించిన బాత్ రూమ్స్, టాయిలెట్స్ సక్రమంగా ఉండగా విద్యార్థులకు సంబందించిన టాయిలెట్స్ మురికి కూపంగా, దుర్గంగద భరీతంగా ఉండటంపై మున్సిపల్ చైర్మన్ యాజమాన్యంపై అగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్స్ ఇలాగే ఉంచుతారా అంటూ అసహనం వ్యక్తం చేసి వెంటనే బాత్ రూమ్స్, టాయిలెట్స్ క్లినింగ్ చేయించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా టాయిలెట్స్ లేకపోవడంపై ప్రశ్నించారు. విద్యార్థినిలకు సౌకర్యాలు లేకపోవడం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు వసూళ్ల మీద ఉన్న శ్రద్ద పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ద్రుష్టి పెట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలకూ రికార్డ్స్, రిజిస్టర్, విద్యార్థుల సంఖ్యలకు సంబందించిన రికార్డ్స్ చూయించాలని ప్రిన్సిపాల్ ను కోరగ చూయించకపొగ నిర్లక్ష్య సమాధానాలు చెప్పడం పై ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు మున్సిపల్ చైర్మన్ ఫోన్ లో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలు, మౌలిక వసతుల సమస్యలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫోన్ లో మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా ఫిర్యాదు చేశారు. విద్యార్థుల తల్లీ దండ్రులు సైతం పాఠశాలలో వనతులపై తెల్సుకోవాలని సూచించారు. చైర్మన్ వెంట కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మరియు జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు జవాన్లు తదితరులు పాల్గొన్నారు...

ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో నిందితుడు స్కూల్ టాపర్ అని చెప్పిన తల్లి

కోల్‌కతా RG కర్ ఆసుపత్రిలోని ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసులో నిందితుడు సంజయ్ రాయ్ గురించి ఆయన తల్లి ఆసక్తికర విషయాలు తెలిపింది. 'సంజయ్ చిన్నప్పటి నుంచి స్కూల్ టాపర్. చదువుతో పాటు స్పోర్ట్స్‌లో ముందుండే వాడు. నా కొడుకు ఇలా చేయడం వెనుక ఎవరున్నా, వారిని కూడా కఠినంగా శిక్షించాలి' అని పేర్కొంది. తన కుమారుడి పట్ల తాను తొలి నుంచి కఠినంగా ఉంటే ఇలా జరిగుండేది కాదని వాపోయింది.

మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్

- సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రేరణలి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి వన మహోత్సవంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఆదర్శనగర్ లో కమిషనర్ ప్రేరణ మొక్కలను నాటి వాటికి నీరు పోయటం జరిగింది. వన మహోత్సవంలో భాగంగా పట్టణంలో నాటుతున్న మొక్కలను, చెట్లకు పాదులు తీయడం, నీరు పట్టడం వంటి పనులను పరిశీలించారు. పెట్టిన ప్రతి ఒక్క మొక్క పెరిగేలా సంరక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.పట్టణమంతా ఇప్పటికే పచ్చదనంతో విలసిల్లుతోందనీ పట్టణ ప్రజలు సైతం మొక్కలను,చెట్లను సంరక్షిస్తున్నారని ప్రతిరోజు మన పరిసరాలలో ఉండే మొక్కలకు నీరు పోసి సంరక్షించాలన్నారు. సిద్దిపేట పట్టణంలోని అన్ని జంక్షన్ లను వాడుకలోకి తీసుకురావాలని యాదగిరి (ఏ ఈ) ని ఆదేశించారు. జంక్షన్లో ఉన్నటువంటి నిలువ నీటిని తొలగించి ప్రతిరోజు సాయంత్రం వేళ వాటర్ ఫౌంటెన్ నడిచేలా చూడాలని, జంక్షన్ చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలని, చెత్తను తొలగించాలని సిద్దిపేట పట్టణంలోని అన్ని జంక్షన్ లను వెంటనే వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో యాదగిరి (ఏఈ),మాధవి(సానిటరీ ఇన్స్పెక్టర్),రమ్య(సీఓ) తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ లో క్యూఆర్టి టీమ్స్ తో సమీక్ష సమావేశం

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధలి

- క్యూఆర్టి (క్విక్ రియాక్షన్ టీమ్స్ తో) నిర్వహించవలసిన విధుల గురించి సమావేశంలి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో, మరియు ధర్నాలు, రాస్తారోకోలు జరిగినప్పుడు చాలా త్వరగా రియాక్ట్ కావాలని విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడ ఏదైనా సంఘటన జరిగిన క్యూఆర్టి టీమ్స్ వెంటనే చేరుకోవాలని సూచించారు. ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు మనం ఉన్నామని భరోసా కల్పించాలని సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంకితభావంతో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని గుర్తించి ప్రతి నెల రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్, ఆర్ఎస్ఐలు వెంకటరమణ, రంజిత్, క్యూఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 23: సిద్దిపేట జిల్లా కేంద్రంలో పోలీసు కన్వెన్షన్ హాల్ లో బంధువులు కందితిరుపతి రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి వారితో పాటు పలువురుప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో నార్కోటిక్ డ్రగ్ టెస్టింగ్ మిషన్ ద్వారా మొదటి కేసు నమోదు

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధలి

- ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానం ఉన్న ఇద్దరి వ్యక్తులపై టెస్టింగ్ నిర్వహించి కేసు నమోదులి

- అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్లను ఉపయోగించాలిలి

- జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పోర్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి.లి

- డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యంలి

- మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యతలి.

- మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలీలి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తేదీ: 22-08-2024 సాయంత్రం 7 గంటలకు ములుగు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న పౌల్ట్రీ ఫార్మ్ వద్ద ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఎలాంటి మద్యం దొరకలేదు వారి ప్రవర్తనలో అనుమానం వచ్చి నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్లతో టెస్ట్ చేయగా గంజాయి సేవించినట్లు రిపోర్టు రాగానే ఇద్దరు నిందితులు 1 గంగబోయి స్వామి తండ్రి నర్సింలు, వయసు 23 సంవత్సరాలు, నివాసం ములుగు. 2 .యు సురేష్ తండ్రి బిక్షపతి వయసు 22 సంవత్సరాలు గ్రామం ములుగు. ఇద్దరి నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్లను జిల్లా వ్యాప్తంగా 100 కిట్లను పంపిణీ చేయడం జరిగింది. అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్ల ద్వారా పరిశీలించాలని సూచించారు పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మారకద్రవ్యాల విషయములో ఎంత పెద్ద వారు ఉన్న ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.

ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఓ చారిత్రాత్మక ఘట్టం.

- మండల పార్టీ అధ్యక్షులు హరినారాయణ గౌడ్.

తెలంగాణ కెరటం నగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం ఓ చారిత్రాత్మక ఘట్టమని అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ అమ్మవారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వరంగల్ సభలో రాహుల్ గాంధీ గారి సూచన మేరకు ఆనాటి రాష్ట్ర పీసీసీ నేటి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉన్నాడు మాట ఇచ్చారని,అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి అందరికీ రెండు లక్షల రుణమాఫీ ఒకే కాలంలో చెల్లిస్తానని మాట ఇవ్వడం జరిగిందని,. దానికి కట్టుబడి నేడు అధికారంలోకి వచ్చిన పది నెలలు గడవక ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపల చేయడం జరిగింది. సాంకేతిక లోపం వలన మరియు రెండు లక్షల పైబడి ఉన్నవారికి కూడా రేషన్ కార్డు, లేకపోయినప్పటికీ ఆధార్ కార్డు అనుసంధానం చేసుకొని కుటుంబంలో రెండు లక్షల రూపాయలు ఋణమాఫీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ కాకుంటే కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహిస్తుంది అని మన ప్రాంత బిడ్డ అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టరు చిక్కుడు వంశీకృష్ణ పలు సందర్భాలలో ప్రజలకు తెలియజేయడం జరిగిందని. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తప్పుడు హామీలు వాగ్దానాలు ఇచ్చే ప్రజలను మోసాలు చేయడం జరిగిందని. ఒక్క గొల్ల కురుమలకు పూర్తిస్థాయిలో గొర్రెల యూనిట్ జరిగిందా, ఏ ఒక్కరికైనా డబల్ బెడ్ రూమ్ వచ్చిందా, ఒక్కరికైనా నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేశారా, దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగిందా అనే ప్రశ్నించారు, మీరు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ మేనిఫెస్టో పెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయక వడ్డీలకు కూడా సరిపోలేదు. ఇవన్నీ పక్కనపెట్టి అధికారం కోల్పోయిన క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ప్రజల మీకు తగిన గుణపాఠం చెప్తారని గుర్తు చేశారు. నిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు ప్రజల నుండి గాని అటు రైతు సంఘాల నుండి గాని రైతుల నుండి గాని ఎటువంటి స్పందన రాకపోవడం వారికి చెంపపెటు లాంటిదని తెలియజేశారు. ఈ ధర్నాలో రైతు రుణమాఫీ అయిన వాళ్లు కూడా పాల్గొనడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ముక్రం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి ఖైరత్, సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, సీనియర్ నాయకులు తిరుమలయ్య, చెన్నకేశవులు, సైదులు, కోటి, హనుమంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి మల్లేష్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక నాయకుడు, అభినవ అంబేద్కర్, ఎస్సీ వర్గీకరణ విజయ సారథి మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారిని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంతటి మల్లేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా జాతి బిడ్డల భవిష్యత్ కలను పెద్దల సహకారంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు తీసుకురావడం కోసం కృషి చేసిన మందకృష్ణ మాదిగ కి యావత్తు మాదిగ,మాదిగ ఉప కులాలు, ప్రతిఒక్కరు రుణపడి ఉంటారని అందుకు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ మందకృష్ణ మాదిగను అభినందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ తదితరులు అన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం.

– ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది.

– బల్మూర్ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిందని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వరంగల్ సభలో రాహుల్ గాంధీ సూచన మేరకు ఆనాటి రాష్ట్ర పీసీసీ నేటి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి అందరికీ రెండు లక్షల రుణమాఫీ ఒకే కాలంలో చెల్లిస్తానని మాట ఇవ్వడం జరిగిందని. దానికి కట్టుబడి నేడు అధికారంలోకి వచ్చిన పది నెలలు గడవక ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపట చేయడం జరిగింది. సాంకేతిక లోపం వలన మరియు రెండు లక్షల పైబడి ఉన్నవారికి కూడా రేషన్ కార్డు లేకపోయినప్పటికీ ఆధార్ కార్డు అనుసంధానం చేసుకొని కుటుంబంలో రెండు లక్షల రూపాయలు ఋణమాఫీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ కాకుంటే నేను బాధ్యత వహిస్తాను అని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టరు చిక్కుడు,వంశీకృష్ణ పలు సందర్భలలో ప్రజలకు తెలియజేయడం జరిగిందిని. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తప్పుడు హామీలు వాగ్దానాలు ఇచ్చే ప్రజలను మోసాలు చేయడం జరిగిందని.

ఒక్క గొల్ల కురుమలకు పూర్తిస్థాయిలో గొర్రెల యూనిట్ జరిగిందా ?ఏ ఒక్కరికైనా డబల్ బెడ్ రూమ్ వచ్చిందా? ఒక్కరికైనా నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేశారా? దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అమలు , జరిగిందా? మీరు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ మేనిఫెస్టో పెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయక వడ్డీలకు కూడా సరిపోలేదని, ఇవన్నీ పక్కనపెట్టి అధికారం కోల్పోయిన డిప్రెషన్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ప్రజల నీకు తగిన గుణపాఠం చెప్తారని గుర్తు చేశారు. గురువారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు ఎలాంటి స్పందన ప్రజల నుండి గాని అటు రైతు సంఘాల నుండి గాని రైతుల నుండి గాని ఎటువంటి స్పందన రాకపోవడం వారికి చెంపపెట్టు లాంటిదని తెలియజేశారు. ఈ ధర్నాలో రైతు రుణమాఫీ అయిన వాళ్లు కూడా పాల్గొనడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి రావు గారు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ గౌడ్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఖదీర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు మాషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు & తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, సీనియర్ నాయకులు రఘు మా రెడ్డి, రామస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి, ప్రశాంత్, బాలరాజు,కుర్మయ, కొట్టే తిరుపతి,రాజేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది.

–మండల అధ్యక్షులు కట్టానంతా రెడ్డి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వరంగల్ సభలో రాహుల్ గాంధీ సూచన మేరకు ఆనాటి రాష్ట్ర పీసీసీ నేటి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి అందరికీ రెండు లక్షల రుణమాఫీ ఒకే కాలంలో చెల్లిస్తానని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు.దానికి కట్టుబడి నేడు అధికారంలోకి వచ్చిన పది నెలలు గడవక ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపట చేయడం జరిగిందని, సాంకేతిక లోపం వలన మరియు రెండు లక్షల పైబడి ఉన్నవారికి కూడా రేషన్ కార్డు లేకపోయినప్పటికీ ఆధార్ కార్డు అనుసంధానం చేసుకొని కుటుంబంలో రెండు లక్షల రూపాయలు ఋణమాఫీ చేయడం జరుగుతుంద ని తెలియజేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ కాకుంటే నేను బాధ్యత వహిస్తాను అని మన నల్లమల్ల ప్రాంత ప్రాంత అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యు లు డాక్టరు చిక్కుడు,వంశీకృష్ణ పలు సందర్భలలో ప్రజలకు తెలియజేయడం జరిగిందని అన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తప్పుడు హామీలు వాగ్దానాలు ఇచ్చే ప్రజలను మోసాలు చేయడం జరిగిందని.ఒక్క గొల్ల కురుమలకు పూర్తిస్థాయిలో గొర్రెల యూనిట్ జరిగిందా ఏ ఒక్కరికైనా డబల్ బెడ్ రూమ్ వచ్చిందా ఒక్కరికైనా నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేశారా దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగిందా అని ప్రశ్నించారు.మీరు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ మేనిఫెస్టో పెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయక వడ్డీలకు కూడా సరిపోలేదు ఇవన్నీ పక్కనపెట్టి అధికారం కోల్పోయిన బ్రహ్మలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ప్రజల నీకు తగిన గుణపాఠం చెప్తారని గుర్తు చేశారు.నిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు ఎలాంటి స్పందన ప్రజల నుండి గాని అటు రైతు సంఘాల నుండి గాని రైతుల నుండి గాని ఎటువంటి స్పందన రాకపోవడం వారికి చెంపపెట్టు లాంటిదని తెలియజేశారు. ఈ ధర్నాలో రైతు రుణమాఫీ అయిన వాళ్లు కూడా పాల్గొనడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 23 : మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన గుగ్గిళ్ల దుర్గయ్య మరియు ర్యాకం లచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శుక్రవారం రోజున వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపి, పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన గతంలో దుర్గయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కిస రాజిరెడ్డి, బాధిత కుటుంబాల సభ్యులు గుగ్గిళ్ల మల్లయ్య, స్వామి, చిరంజీవి, ర్యాకం చంద్రయ్య, సంధ్య, గుగ్గిళ్ల మాజీ సర్పంచ్ విశ్వేజు నాగభూషణం, నాగుల నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కొంకటి సురేష్, కొంకటి ఆగయ్య, గుగ్గిళ్ల తిరుపతి, కొంకటి కుమార్, గుగ్గిళ్ల శంకర్ బాబు, గుగ్గిళ్ల రాజేష్, గుగ్గిళ్ల ఆదిమల్లయ్య, ర్యాకం బాలయ్య, మాశం అజయ్, జేరిపోతుల కిరణ్, లింగాల బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైనా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

తెలంగాణ కెరటం ఆగష్టు 23 దర్మపురి నియోజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట్ మండల బిఆర్ఎస్ బిసి సెల్ మండల అద్యక్షులు కుమ్మరి వెంకటేష్ నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అద్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్ కొప్పుల సురేష్ జుపాక కుమార్ మూగళ సత్యం బాలసాని రవి సత్యం కొత్త హరీష్ మేర్గు కొమురయ్య నైనాల అజేయ్ అల్లూనూరి సత్యం తరాల తిరుపతి ఎట్టెం నర్సయ్య తిరువతి తదితరులు పాల్గొన్నారు

ఖేడ్: లో వాహనాల తనిఖీ

తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు23) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రతి మండలాల వారి పోలీసులు మరియు డీఎస్పీ వెంకట్ రెడ్డి గారు నారాయణఖేడ్ సిఐ గారు నారాయణఖేడ్ ఎస్ఐ ప్రతి మండలాల యొక్క ఎస్సైలు పోలీసులు వాహనాలను తనిఖీ చేయడం జరిగింది అందులో భాగంగా నారాయణఖేడ్లు నిన్న జరిగిన తనిఖీలు వాహనాలకు పేపర్లు సరిగా లేకపోవడంతో వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా వాహనాలకు నంబర్ ప్లేట్ లేనిచో సీజ్ చేస్తామన్నారు తనిఖీలో భాగంగా డ్రింక్ అండ్ డ్రైవ్ కూడా నిర్వహించారు

హాజీపుర మజీద్ ఏ హుస్సేన్ దగ్గర విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,23 : కోరుట్ల పట్టణంలోని 02,వ వార్డు హాజీపుర మజీద్ ఏ హుస్సేన్ దగ్గర విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.ఏ.ముస్కిత్ (ముజ్జు) శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఏ.ముస్కిత్ (ముజ్జు) మాట్లడుతూ హాజీపుర మజీద్ ఎ హుస్సేన్ నిర్మించి 02 రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు ఆ మసీదులో కరెంటు లేకపోవడంతో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఈ విషయమై గతంలో కూడా మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కాని ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని అన్నారు. వ్యక్తిగత చొరవ తీసుకొని ఈ మజీద్ ఎ హుస్సిన్ కు 05 విద్యుత్ స్తంభాలు త్వరగా ఇప్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులను కోరారు.

అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సబిత ఆనంద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 23 వికారాబాద్ శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ మరియు మహిళా కౌన్సిలర్లు శ్రీమతి పావని చంద్రశేఖర్, సంతోష నర్సింలు, రాజ్యలక్ష్మిరమణ,దమయతి వెంకటేష్ మరియు అనితఅనంతయ్య తదితరులు పాల్గొన్నారు...

వీడుకోలు సమావేశ కార్యక్రమం

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 దోమ మండల పరిధిలోని తిమ్మయపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శారద మూడు సంవత్సరాలు,కవిత తొమ్మిది సంవత్సరాలు ఉపాధ్యాయురాళ్ళగా పనిచేశారు, వీరు బదిలీపై వేరే పాఠశాలకు బదిలి కావడంతో వారిని గ్రామ ప్రజలు జి.వెంకటయ్య,ఈడిగి రమేష్ గౌడ్,సి.సాయిరామ్, యం.అంజీలయ్య, యం.రాఘవేందర్, సి.రమేష్,యండి. యబద్దీన్, హెచ్.శేఖర్, ఎ.యాదయ్య, సి.శ్రీనివాస్,యం .బాబయ్య, ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయురాళ్ళు మాట్లాడుతూ ఈ గ్రామ పాఠశాలలో పనిచేయటం చాలా గర్వంగా ఉందని మమ్మల్ని గ్రామ ప్రజలు స్వంత మనుషులుగా చూసారని మమ్మల్ని సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు,భాగ్యలక్ష్మి,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

వెల్టూర్ హైస్కూల్ మైదానాన్ని పరిశుభ్రత చేసిన చేసిన గ్రామ యువత.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామ పాఠశాల మైదానం లో గడ్డి పెరిగి క్రీడాకారులకు అటు విద్యార్థులకు ఆటలు ఆడుకోవటానికి కానీ, స్కూల్ విద్యార్థులకు పోవడానికి కానీ ఇబ్బందిగా మారడంతోగత కొన్ని రోజులుగా గ్రామ యువకులు వాలీబాల్ అడుగుతున్న క్రమంలో నిన్న క్రీడాకారులకుప్రోత్సాహకరంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ ప్రదీప్ రెడ్డి మరియు అమరేందర్ రెడ్డి గార్లు 1500/- ప్రకటించి ఇవ్వగా అట్టి డబ్బులను ఎక్కడ ఖర్చు చేయకుండా ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు మారొద్దు అనే ఉద్దేశంతో వచ్చిన నగదు డబ్బును పాఠశాల మైదానంలో ఏపుగా పెరిగిన గడ్డిని మరియు చెట్లను జేసిబి సహాయంతో మరియు ట్రాక్టర్ సహాయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయ బృందం పర్మిషన్ తో శుక్రవారం తొలగించారు.అడిగిన వెంటనే గడ్డి తొలగించడానికి ముందుకు వచ్చి ట్రాక్టర్ సహాయంతో సాయం చేసిన గ్రామ మైనార్టీ యువకుడు ఎండి ఖాదర్, ఫిరోజ్లి గార్లకు ధన్యవాదాలు. పాఠశాల బృందం అదేవిధంగా చెట్లను మరియు స్కూల్ లోపలికి గేట్ ముందల వర్షపు నీరు పోవడం ద్వారా ఇబ్బంది గా మారిందని అందుకు జేసిబి శ్రీను ని అడిగిన వెంటనే వచ్చి డీజిల్ 1000/- రూపాయలు తీసుకొని తొలగించారు. యువత ముఖ్యంగా చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ముందుకు పోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెరిగితే ఫిట్ నెస్ తో పాటు హుషార్ తనం ఎక్కువగా ఉంటుంది నాలెడ్జ్ పవర్ ఎక్కువ వస్తుందని దానివల్ల ఎలాంటి వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలతో పాటు చదువుకు దగ్గర అవుతారనే ఉద్దేశ్యంతో ఇలా చొరవ తీసుకొని చేయడం జరిగిందని,చేయించిన వారిలో గుద్దటి బాలరాజు, ఎండి సమ్మద్, నాగరాజు, సయ్యద్, శ్రీను తదితరులున్నారు.

దమ్ము ఉంటే భూమి ఎక్కడ కబ్జా చేశానో చూపెట్టండి..

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిధి 22 బొంపల్లి కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరిన మాజీ ఎంపీటీసీ రాఘవపురం రాములుదోమ: నిన్న కేటీఆర్ పిలుపు మేరకు దోమ మండల కేంద్రంలో రుణమాఫీ వర్తింపజేయాలని ధర్నా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పై బొంపల్లి మాజీ ఎంపిటిసి రాములు అనుచిత వ్యాఖ్యలు చేశారని శుక్రవారం బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కాంగ్రెస్నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శుక్రవారం మాజీబొంపల్లి ఎంపీటీసీ రాఘవపురంరాములు స్పందించారు. ఈ సందర్భంగా ఆయనమా మాట్లాడుతూ బొంపల్లి కాంగ్రెస్నాయకులకు రాజకీయంగా ఎదు రుకునే దమ్ములేకా నా సొంత విషయాలలో జోక్యం చేసుకుంటున్నారని అలాగే నాకు రుణమాఫి అయ్యింది అంటున్నారు రుణమాఫీ ఎక్కడ అయ్యిందో చూపెట్టాలి అని ఆయనకాంగ్రెస్నాయకులు తెలిపారు. కొంత మంది నన్ను నా గ్రామంలో తిరగనివ్వం నా ఇంటిపై దాడి చేస్తాం అని అంటున్నారు. అంబేద్కర్ విగ్రహం ముందు నుండి కాంగ్రెస్ నాయకులకు మీకు దమ్ము ఉంటే రండి రాజకీయంగా ఇక్కడే మాట్లాడుదాం అని ఆయన అన్నారు. అలాగే పరిగిలో కోళ్లమురేష్ అనే వ్యక్తి వాడు ఒక అడుక్క తినెటోడు వాడుకూడా నాపై ఏవేవో మాటలు మాట్ల

వికారాబాద్ మండలం పీరంపల్లిలో కల్లు తాగి అస్వస్థత గురైన వారిని ఆసుపత్రిలో పరామర్శించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 అది ఈత కల్లు కాదు తాటి కల్లు కాదు అది డైజోఫామ్ కల్లు. కల్తీకల్లు తాగకండి వికారాబాద్ లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కల్తీకల్లును పూర్తిగా నిషేధించాలి మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలి కల్లు తాగి అస్వస్థత గురైన వారిని మెరుగైన వైద్యం అందించాలి.అనుమతి లేని కల్లు దుకాణాలను బంద్ చేయాలి. అధికారులపై చర్యలు తీసుకోవాలి. వికారాబాద్ మీడియాతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ఎంపీ గారితో పాటు బాధితులను పరామర్శించిన వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు". ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కోట్ పల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

బృందావన్ క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఆక్సిజన్ పార్కులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా కృప మహిళా సంఘం ఆధ్వర్యంలో బృందావన్ క్యాంటీన్ ఆక్సిజన్ పార్కులో ప్రారంభించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు మరియు వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మరియు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కూర్ మరియు వైస్ చైర్మన్ దారం శంకర్ సేటు మరియు కౌన్సిలర్లు రామకృష్ణ, నర్సింలు హనుమండ్లు, సయ్యద్,వివేకానంద మరియు శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

భూ సమస్యల పైన ధరణి సమస్యలను అడిగి తెలుసుకున్న మెదక్ ఆర్డిఓ రమాదేవి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 23: అభిప్రాయ సేకరణ మెదక్ కలెక్టరేట్ ఆర్డీవో ఆఫీసర్ రమాదేవి వివిధ భూ సమస్యల పైన ధరణి సమస్యల ప్రజలకు న్యచ్చమైన ఇటువంటి ఇబ్బందులతో రియల్ ఎస్టేట్ భూములు అమ్మడం కొనటం వలన తీవ్రమైన ఇబ్బంది అవుతుందని కడకు వచ్చిన సర్పంచులు చిన్న సన్నగా రైతులు తమ ఆవేదనను,రమాదేవితో వ్యక్తం చేశారు.

కోమటిపల్లి, గిరిజన తండా ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి.

- రామాయంపేట తహసిల్దార్ రజిని కుమారికి వినతి పత్రం అందజేసిన కోమటిపల్లి ప్రజలు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 23: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ నుండి కోమటిపల్లి, కోమటిపల్లి తండాను రామాయంపేట తండా మున్సిపల్ నుండి వేరు చేసి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రజల యొక్క ఆవేదన. కోమటిపల్లి గ్రామ ప్రజలు రెండు తండాల ప్రజలు పార్టీలో ఉన్నందున వారికి వచ్చే చిన్న చిన్న ఉపాధి హామీ పనులు చిన్న సన్నకారు రైతులు ఇంటి బిల్లులు నల్లబిళ్ళలో అధికంగా వస్తున్నాయని వారి యొక్క ఆవేదన,కోమటిపల్లి ఈ రెండు తండాలను వేరు చేస్తామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ అప్పుడున్న ఎమ్మెల్యే,కోమటిపల్లి మరియు రెండు తండాలను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయించలేకపోయింది. ప్రస్తుతం ఉన్నటువంటి ఎమ్మెల్యే రోహిత్ రావు ఇట్టి విషయంలో చొరవ తీసుకొని ఇబ్బంది పడుతున్న ఈ ప్రజలకు రామాయంపేట మున్సిపల్ నుండి తొలగించి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్నటువంటి ప్రజలు రోహిత్ రావుకి విన్నపించుకుంటున్నారు.

ఇట్టి కార్యక్రమంలో,ఆర్ స్వామి,కే ప్రవీణ్ కుమార్,బండారి రాజా గౌడ్,నురేష్ నాయక్,రాములు, సురేందర్, పరశురాములు,ఆర్ గట్టు,స్వామి,మల్లేశం,లక్ష్మయ్య, భిక్షపతి,రమేష్ ,రాజు,బాలమల్లు, నరేష్ ,వడ్డరి సంతోష్ ,నర్సింలు, తదితరయువకులు భారీ ఎత్తున పాల్గొని వినతి పత్రం తహసిల్దార్ రజిని కుమారికి ఇవ్వడం జరిగింది.

కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం.

- పట్టణంలో 38 మంది, మెదక్ మండలం లో 40 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత.
- మెదక్, హవేలీ ఘనపురం, రామాయంపేట, పాపన్నపేట మండలాల్లో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే బాధితులకు సహాయం అందజేత.
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 23: కళ్యాణ లక్ష్మి పథకం ఇదింటి ఆడబిడ్డలకు ఒక వరం అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మెదక్ పట్టణం, మండలంకు చెందిన 78 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గంగాపూర్ ప్రభాకర్ గౌడ్ కూతురు వివాహం అయినందున వారి గృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు. పాపన్నపేట మండలంలోని కుర్తివాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, పాపన్నపేట మండలం లోని ఎల్లాపూర్ గ్రామంలోని అభిలాష్ నూతన గృహ ప్రవేశం కు హాజరైన రోహిత్ రావు, మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్స్ లో మెదక్ పట్టణ కౌన్సిలర్ చోళ రామ్

చరణ్ యాదవ్ కూతురు వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ నియోజకవర్గంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్. మైనాంపల్లి రోహిత్ రావు హవేలీ గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామం లో గొల్ల కురుమ మల్లన్న గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ను అందజేశారు. అదేవిధంగా ఎస్సీ సంఘానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. హవేలీ గణపురం మండలంలోని కొచ్చెరువు తాండాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే. కొత్తపల్లి గ్రామపంచాయతీకి మొదటిసారిగా రావడంతో ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

- లక్ష్మాపూర్, తొనిగండ్ల మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లన్న గారి చిన్ననాగులు తెలిపారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 23: మెదక్ జిల్లా రామాయంపేట మండలం తోనిగండ్ల గ్రామంలో నిరుపేద కుటుంబం ఐన వొత్తుగారి అమృత భర్త క్రీ శే. బూదయ్య కుమార్తె వొత్తు లత వివాహం సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు,రోహిత్ రావుగార్లు పుస్తె మట్టెలు కానుకగా పంపించారు. కనుకను ఆ కుటుంబానికి అందిచడం జరిగినది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లన్న గారి నాగులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు మెగమ్మగారి శంకరయ్య,కోటి గారి బాలకృష్ణ,ఆటిగారి రాజు,రంగేరి శంకరయ్య,రొండ్ల హరీష్, మైసంగల ప్రశాంత్, అమ్మన్న గారి దుర్గయ్య, పోలీస్ చంద్రశేఖర్, పోలీస్ సుధాకర్, బీసు విజరావు, బిసురాజ రాములు, ఓతుగారి సిద్ధరములు, వొత్తుగారి దుర్గయ్య,వొత్తుగారి అశోక్, అమ్మన్నగారి సతీశ్, అమ్మన్నగారి సిద్ద సిద్ధ రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

గ్రూప్ 1 ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కిష్టంపేట యువకుడు

తెలంగాణ కెరటం,చందుర్తి : ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గడ్డం సుధీర్ ప్రతిభ కనబరిచాడు .అసిస్టెంట్ ఎక్స్క్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగానికి ఎంపికయ్యాడు . సుధీర్ తండ్రి గడ్డం సత్యనారాయణ మిషన్ కూడుతూ జీవనం సాగిస్తున్నాడు . తల్లి సుజాత గృహిణిగా ఉన్నారు.ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామస్తులు, సుధీర్ కు ఘనంగా సన్మానం చేసారు, ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి, కొమ్ము రమేష్,తాజా మాజీ సర్పంచ్ అంబిరి నరేష్ కల్పనా, నాయకులు వుగిలే శ్రీనివాస్,ఇస్మాయిల్, పకిడే గోపాల్,వుగిలే ప్రశాంత్, బాణాల లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

రసమయి అవినీతిని ప్రశ్నించినందుకే కవ్వంపల్లి పై విమర్శలు

- ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 23 : మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని మానకొండూరు నియోజకవర్గంలో చేసిన అవినీతి, అక్రమాలు, భూ దందాల గురించి ప్రశ్నించినందుకే మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు రాసూరి మల్లికార్జున్ అన్నారు. గడిచిన పది సంవత్సరాలలో ఒక్క సంక్షేమ పథకమైన నిజమైన లబ్ధిదారులకు ఇచ్చిన దాఖలాలు లేవని, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నామినేటెడ్ పదవులు అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు? ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్రంలోని మచ్చలేని నాయకుడని గత పదిహేను సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటూ ఎంతో మందికి ప్రాణం పోశారని, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని మీ నాయకులే రైతులతో ధర్నా చేస్తుంటే కవ్వంపల్లి సత్యన్నారాయణ రెండు లక్షల రుణమాఫీ ఎలా అవుతుందని, మీ అసత్యపు మాటలు మానకొండూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఎమ్మెల్యే ను విమర్శిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

దాడికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలి

- జిలాల్పూర్ లో ముదిరాజు పై దాడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తాం.
- కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.
- జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించిన ముదిరాజులు.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా జిలాల్ పుర్ గ్రామంలో రామ్ లింగప్ప అనే ముదిరాజ్ వ్యక్తిపై గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గం నాయకులు దేవాలయం ముందు గ్రామ నడిబొడ్డున విచక్షణ రైతంగా దాడి చేయడం ఏమైనా చర్య అని జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్ లింగప్ప అనే వ్యక్తి కుటుంబికుల పెద్దలు దాదాపు 30 ,35 సంవత్సరాల క్రితం కొన్న భూమిపై ఆనాడు అమ్మిన వారి వారసులు రెడ్డిలు పది సంవత్సరాల క్రితం కర్ణాటక కోర్టును ఆశ్రయించినారు. కోర్టులో కేసు నడుస్తున్నది కేసు రామలింగప్ప ముదిరాజ్ కుటుంబికుల కు అనుకూలంగా ఉన్నది.నెల రోజుల్లో తిర్పు రామలింగప్ప ముదిరాజ్ కు అనుకులంగా రాబోతున్నది.ఇది కేసు వేసిన వారు పసిగట్టి ... గ్రామం లో హనుమాన్ ఆలయంలో రామలింగప్ప ముదిరాజ్ పూజలు నిర్వహిస్తుండగా, నారాయణరెడ్డి, లక్ష్మి, అక్షిత రెడ్డి, అఖిలేష్ రెడ్డిలు కేసు ఓడిపోతున్నాము అని తెలుసుకొని ఒక పథకం ప్రకారం రామలింగప్ప ముదిరాజ్ కుటుంబంలో చదువుకున్న వారు ఎవరు లేకపోవడంతో రామలింగప్పను చంపితే ఆ మిగత వారిని బెదిరించి కేసును తమ వంకా మలుపు తిప్పుకోవచ్చని... రామలింగప్పను కొట్టి చంపడానికి ప్రయత్నించినారు అని అన్నారు. వారు ఆ వ్యక్తిపై దాడి చేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన బోయ కులస్తులు రక్షించి నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రామలింగప్ప ముదిరాజ్ పరిస్థితి విషమించడంతొ నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మహబూబ్ నగర్ కు రిఫరెన్స్ చేసినారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మహబూబ్ నగర్ నందు చికిత్స కొనసాగుతుంది.రామలింగప్ప ముదిరాజ్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. కావున పోలీసులు వెంటనే వారిపై చర్యలు తీసుకొని హత్యాయత్నం కేసు నమోదు చేసి తక్షణమే వారిని జైలుకు పంపాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న వ్యక్తిని మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎర్ర శేఖర్ ముదిరాజ్ మాజీ ఎమ్మెల్యే పరమర్శించినారు.వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కుటుంబంలో దెబ్బలు తిన్న మిగతా వారిని పరామర్శించడానికి జిలాల్ పుర్ గ్రామం వెళ్ళిన నారాయణ పేట ముదిరాజ్ పెద్దలను ఈ సంఘటన కు పాల్పడిన వారు తమ కుటుంబం లో ఉన్న మహిళలను ముదిరాజ్ సంఘం పెద్దలపై ఉసిగొల్పినారు. తిరిగి నారాయణపేట జిల్లా కేంద్రంచేరుకొని ముదిరాజ్ సంఘం పెద్దలు, ముదిరాజ్ కులస్థులు పెద్ద సంఖ్యలో సత్యనారాయణ చౌరస్తాలో ధర్న చేసి ...రామలింగప్ప ను చంపుతున్నవారిపై అటమ్ టు మర్డర్ కేసు కట్టి వారిని వెంబడే అరెస్టు చేయాలని ముదిరాజులు డిమాండ్ చేశారు. పోలిసులు నిర్లక్ష్యం వ్యవహరిస్తే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ధర్న లు చేపడతం అని తెలియజేశారు. ఎ.కాంత్ కుమార్ ,మిర్చి వెంకటయ్య, ఎల్ఐసి గొవింద్ గేరి లక్ష్మీ కాంత్, కుటిమారి నర్సిములు,అపిడెపల్లి రాము,సంకలపురం చంద్రు,కతల్ కౌన్సిలర్,సంకలపురంమల్లేష్,పోషల్ రాజేష్, గొడుగు లక్ష్మణ్ తదితరులు బి.సి కుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 23: మెదక్ జిల్లా రామాయంపేట ఎంపీపీ హెచ్ఎం ఐరేని రవీందర్ గౌడ్ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రామాయంపేటలోని స్వగృహంలో ఐరన్ రవీందర్ గౌడ్ భౌతిక గాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ నూతన ఎస్ఐను సన్మానించిన తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారోడి సురేష్, బాల్కొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బద్దం రాజశేఖర్ , మాజీ ఉపసర్పంచ్ లచ్చ ల గంగారెడ్డి, శ్రీను,పలువురు కాంగ్రెస్ నాయకులు, శుక్రవారం రోజున మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై విక్రం భూపల్లిని పూల మాలలు వేసి, శాలువలు కప్పి, ఘనంగా నత్కరించి సన్మానించారు. అనంతరం నూతన ఎస్.ఐ కి ,శుభాకాంక్షలు తెలియజేశారు.

మండల స్థాయి క్రీడోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు

తెలంగాణ కెరటం: కల్హేర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామం లో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్ ఐ68వ మండల స్థాయి క్రీడోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు అనంతరం విద్యార్థులు ఆడిన ఆటలను ఎమ్మెల్యే వీక్షించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశంలో క్రీడారంగం కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్న రంగం కావున కొద్దిసేపు విద్యతోపాటు క్రీడా కార్యక్రమాలలో కూడా పాల్గొనాలి అలాగే ప్రతిరోజు విద్యార్థులకు ఒక పీరియడ్ సమయం కూడా క్రీడల కోసం కేటాయించాలి అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గుండు లక్ష్మణ్ నరసింహారెడ్డి మాజీ సి డి సి చైర్మన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

నవ దంపతులకు అంబేద్కర్ చిత్ర పటం బహుకరణ

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 :
నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం ఇత్వార్ పేట్ గ్రామం లోశుక్రవారం రోజు ఎనుగుందుల నర్సయ్య మహారాజ్.మేఘన మహారాణి ల వివాహం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వివాహానికి అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు. దొనకంటి లింగన్న మాల . నవ వధువరులకు అంబేద్కర్ ఫొటో తో పాటు దమ్మపద బుద్ధుడు పుస్తకం బహుకరించారు ఈ కార్యక్రమం లో సిహెచ్ ప్రసాద్. భార్గవ్ అవినాష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుండా ఎస్పీ కార్యాలయం ఆవరణలోకి ప్రవేశం లేదు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23): నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణ గేటు వద్ద హెల్మెట్ ధరించాల్సిందేనని బ్యానర్ ప్రదర్శించారు .హెల్మెట్ లేకుండా ఎస్పీ కార్యాలయం ఆవరణలోకి ద్విచక్ర వాహనదారులకు ప్రవేశం అనుమతి లేదంటూ ముందస్తు సూచనలు చేశారు ఇది ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి 1, 348క్యూసెక్కుల వరద నీరు

కామారెడ్డి-నిజామాబాద్ జిల్లాలకు వరప్రదయినిగా నిలుస్తున్న నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల రిజర్వాయర్ లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం ప్రాజెక్టులో 1, 348 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి నీటిమట్టం 1, 405 అడుగులు కాగా, ప్రస్తుతం 1, 391. 49అడుగుల నీరు నిల్వ ఉన్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ శివ ప్రసాద్ తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక మిషన్

మొదటి పేజీ తరువాయి భాగం

పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. ఏ గడువులోగా ఎంత పని జరుగుతుందనే నిర్ణీత కాల వ్యవధిని ఇందులో పొందుపరుస్తారు. ఎప్పటివరకు ఏయే పనులు పూర్తవుతాయనే పనుల అంచనాలను ప్రస్తావిస్తారు. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమం తప్పకుండా పనితీరును సమీక్షించుకొని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించింది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ప్రత్యేకంగా ఆన్లైన్ పోర్టల్ను నిర్వహిస్తుంది. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్ డేట్ డేటాను ఇందులో పొందుపరుస్తుంది.

స్పీడ్ ప్రోగ్రామ్ లోని 19 ప్రాజెక్టులు

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్,
శాటిలైట్ టౌన్ల అభివృద్ధి,
మెట్రో రైలు విస్తరణ,
జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ,
రీజినల్ రింగ్ రోడ్,
హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు, రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు,
ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం,
మహిళా శక్తి పథకం అమలు,
జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం,
రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్‌లు,
అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి,
ఐటీఐలలో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు, కొత్త ఉస్మానియా హాస్పిటల్, 15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు,
హెల్త్ టూరిజం ప్రమోషన్
ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్,
టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం,
యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు

పీర్యాటక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాకు వినతి

హనుమకొండ : తెలంగాణ టూరిజం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారి వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి. రాజాకు టూరిజం ఉద్యోగులు కోరారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొనేందుకు హనుమకొండకు విచ్చేసిన డి. రాజాకు టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబ్బు రాజమౌళి మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని రాజాను కోరినట్లు చెప్పారు. టూరిజం కార్పొరేషన్ లో గత 23 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా తాము ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, కానీ నేటివరకు తమను క్రమబద్ధీకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తరువాత టూరిజం కార్పొరేషన్ కు 941 పోస్టులు కేటాయించారని, కాంట్రాక్టు పద్ధతిలో 170 మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. క్రమబద్ధీకరణ విషయములో ఆర్థిక పరమైన బాధ్యత టూరిజం కార్పొరేషనే భరిస్తుందని కార్పొరేషన్ ఎం. డి కూడా ప్రభుత్వానికి లేఖ రాశారని, ఇప్పటికైనా ప్రభుత్వం తమకు 61 సంవత్సరాల కాలపరిమితి పెంచుతూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. సాంబశివ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్యామ్, అజయ్, శ్రీనివాస్, తిరుపతి, సదానందం, రాఘవేంద్ర, కిరణ్, సతీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి: మహిళా కమిషన్ కు ఫిర్యాదు.

నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డి పల్లికి గ్రౌండ్ రిపోర్టుకు వెళ్లిన మహిళ జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డిల పై దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నెరేళ్ల శారదను మహిళా జర్నలిస్టులు కలిసి ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ఫ్యాక్షనిస్టు వాతావరణం నెలకొందని మహిళ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. రిపోర్టింగ్ కు వెళ్లిన మహిళా జర్నలిస్టులపై కొండారెడ్డి పల్లిలో కొందరు గూండాల్లాగా వ్యవహరించి దాడి చేయడమే కాకుండా, తీవ్రమైన అసభ్యకరంగా వ్యవహరించారని మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు తెలిపారు. ఈ దుశ్చర్యలకు పాల్పడ్డవారి పై చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోరారు. మహిళ కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో %ఖఔజీ% రాష్ట్ర నాయకులు ఎ.రమణ కుమార్ కూడా ఉన్నారు.

ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్ ను నిర్వహించే అవకాశం మాకు ఇప్పించండి

భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు వసతులు ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలిపిన ముఖ్యమంత్రి

2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన విషయాన్ని కేంద్ర మంత్రి మాండవీయ దృష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్‌లో ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని కేంద్ర మంత్రి మాండవీయకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2025, జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రి మాండవీయకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాలవెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్ని రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రికి తెలిపిన ముఖ్యమంత్రి స్పోర్ట్స్ యూనివర్సిటీకి అవసరమైన ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర మంత్రి మాండవీయకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడా వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని పెంచాలని కేంద్ర మంత్రిని కోరిన ముఖ్యమంత్రి జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్ బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అప్‌గ్రెడేషన్ కు సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రి మన్ సుఖ్ ఎల్ మాండవీయను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జుక్కల్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు పటేల్, జుక్కల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గంగనాయక్, పెద్ద ఎద్ది మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ విజయ్ పటేల్ బీజేపీ పార్టీ నుండి మాజీ ఏఎంసీ సాయాగౌడ్, జుక్కల్ మాజీ సర్పంచ్ రాములు సెట్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాజు పటేల్, పెద్దఎద్ది రిటైర్డ్ టీచర్ నివర్తి గురూజీలు కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానం పలికారు.

జుక్కల్

మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నాడు కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి జెక్కు మల్హర్ సమాజ్

రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలి

అఖిలాభారత కిసాన్ ప్రిపరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్

మండలంలోని అంబేద్కర్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని రుణమాఫీ కానీ అధికారులను వెంటనే విచారణ చేసి సస్పెండ్ చేయాలని రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని నినాదాలు ఇస్తూ తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి వినతి తహసిల్దార్ రాజకుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాక ఆఫీసుల చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒకపక్క బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా రైతులకు ఇబ్బంది పెడుతున్నారని ప్రభుత్వం వెంటనే వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతులందరికీ రెండు లక్షల రూపాయలు వెంటనే వాళ్ళ అకౌంట్లో జమ చేయాలని కొత్త రుణాలు ఇచ్చి రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే మూడు నెలలు అవుతుంది వ్యవసాయం మొదలుపెట్టి వానకాలం పంటలన్నీ పెట్టుబడి పెట్టి రుణమాఫీ కాక రైతులందరూ ప్రైవేటు వ్యక్తుల ద్వారా అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ రైతాంగాన్ని కాపాడాలని ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు వెంటనే ప్రకటించి వాళ్ళ అకౌంట్లో జమ చేసి రైతులను కాపాడి కొత్త రుణాలను ఇచ్చే విధంగా బ్యాంకర్లకు ప్రభుత్వ అధికారులకు తెలపాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కన్వీనర్ గోనే రామచందర్, రౌతు శ్రీనివాస్, ఎన పోతుల సాంబయ్య, మండల ఐలయ్య, జక్కా అశోక్, యారా సంపత్,దత్తు దూడయ్య, వడ్లకొండ పరుశరాములు, సోమిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చెయిర్మెన్ పదవికి చీకోటి మనోజ్ కుమార్ అర్హుడు

.. ముక్తకంఠంతో కోరుతున్న నిజాంసాగర్, పిట్లం మండలాల ప్రజలు

నిజాంసాగర్

మండలంలోని మాగి గ్రామానికి చెందిన చీకోటి మనోజ్ కుమార్ పిట్లం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చెయిర్మెన్ పదవికి అన్ని రకాలుగా అర్హుడని, ఆయనకే ఏఎంసీ చెయిర్మెన్ పదవిని కట్టబెట్టాలని పిట్లం, నిజాంసాగర్ మండలాల ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు అదిష్టానాన్ని కోరుతున్నారు. చీకోటి మనోజ్ కుమార్ తండ్రి చీకోటి రాంకిష్టయ్య సైతం ఇతర పార్టీల వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎంత ఆశ జూపినా పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజాప్రతినిదులకు సైతం తనవంతు సలహాలు, సూచనలు అందించి పార్టీలోనే కొనసాగారని, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొనసాగిన కాలంలో దిసిసి అధ్యక్షులుగా డి శ్రీనివాస్ ఉన్న సమయంలో సైతం రాంకిష్టయ్య కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా నిలిచాడని కొని ఆడారు. పిట్లం ఏఎంసీ చెయిర్మెన్‌గా సైతం రాంకిష్టయ్య ఎనలేని సేవలందించారని వారు అన్నారు. ఇప్పుడు అదే తీరుగా రాంకిష్టయ్య కుమారుడైన చీకోటి మనోజ్ కుమార్ కు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చెయిర్మెన్ పదవిని ఇచ్చి కాంగ్రెస్ అదిష్టానం పార్టీ ప్రతీ ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తుందన్న మాట నిలబెట్టుకోవాలని మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

నవోదయలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నిజాంసాగర్

మండలంలోని జవహర్ నవోదయా విద్యాలయంలో 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతిలో సీట్లకు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని నవోదయా ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో శుక్రవారం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలకు ఆన్‌లైన్ అప్లికేషన్ సమర్పించేందుకు సెప్టెంబర్ 16, 2024 చివరితేదీ కాగా 18 జనవరి 2025వ తేదీనా ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని, దరఖాస్తులను సంబంధిత నవోదయా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కొరకు జవహర్ నవోదయా ప్రిన్సిపాల్ సెల్ 9701907749 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అక్రమంగా తరలిస్తున్న కోడెలు ఆవు దూడ పట్టివేత

మండలం డబ్బా

గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు కోడేలు ఒక ఆవు దూడలను ట్రాలి ఆటోలో తరలిస్తున్నారని పక్క సమాచారంతో శుక్రవారం పట్టుకోవడం జరిగింది.

ఆడేపల్లి నుండి డబ్బా గ్రామం మీదుగా మహారాష్ట్రకు తరలిస్తుండగా డబ్బా ఎక్స్ రోడ్ వద్ద పట్టుకోని ట్రాలీ ఆటో సీజ్ చేసి ట్రాలీఆటో డ్రైవర్ కంబాల హరి ప్రసాద్ తండ్రి చంద్రయ్య చింతలమానేపల్లి పై కేసు నమోదు చేసుకొని రెండు కోడెలను ఒక ఆవు దూడను కాగజ్ నగర్ గోషాలకు తరలించడం జరిగిందనీ ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి మల్లేష్....

నాగర్ కర్నూల్ జిల్లా... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక నాయకుడు, అభినవ అంబేద్కర్, ఎస్సీ వర్గీకరణ విజయ సారథి మందకృష్ణ మాదిగ ను అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంతటి మల్లేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏండ్ల జాతి బిడ్డల భవిష్యత్ కలను పెద్దల సహకారంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు తీసుకురావడం కోసం కృషి చేసిన మీకు యావత్తు మాదిగ మాదిగ ఉప కులాలు, ప్రతిఒక్కరు రుణపడి ఉంటారని అందుకు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్, నరేష్ మాదిగ తదితరులు అన్నారు.

ఇంచార్జి ఏవో గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ కుమార్

సాధారణ బదిలీల్లో భాగంగా తాండూర్ మండల వ్యవసాయ అధికారి గా విధులు నిర్వహించిన కిరణ్మయి మందమర్రికి బదిలీ కాగా బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ తాండూరు కు ఏఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వ్యవసాయ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతు సమస్యల పరిష్కారానికి పనిచేయాలని కోరారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు.

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

నిజామాబాద్

జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ, అనూప, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి రైతు సంఘాల ఆందోళనకు పూర్తి మద్దతు

నిజామాబాద్ జిల్లా

కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ కోసం శనివారం రైతు సంఘాలు చేపట్టే ఆందోళన కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పల్లె గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net